


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం | 16 నవంబర్ 2024 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 25

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం పాడ్యమి రా.1.04, కృత్తిక రా.9.12 వర్జ్యం ఉ.9.54 నుంచి 11.25 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.37 వరకు

## గిరిజన వారసత్వాన్ని

# పరిరక్షిస్తాం

- ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ ప్రభుత్వం అదృష్టం
- పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు
- బిర్సా ముండా, శ్రీనగర్, సిక్కింలో గిరిజన పరిశోధనా కేంద్రాల ఏర్పాటు
- ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తాం
- బీహార్ సభలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



6 లో

## అమిత్ షాకు తప్పని ఎన్నికల తనిఖీలు



6 లో

- హింగోలి అసెంబ్లీ నియోజకవర్గంలో షా ప్రచారం
- హెలికాప్టర్‌ను తనిఖీ చేసిన అధికారులు

## భారత్‌కు ఆ ఇబ్బందులు తప్పవు

- కానీ ఇరుదేశాల సంబంధాలు బలపడతాయి
- ట్రంప్ మాజీ సహాయకురాలు లీసా కర్టిస్



6 లో

## శ్రీలంకలో పీపుల్స్ పవర్ పార్టీ గెలుపు



- శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకే నేతృత్వంలో అధికార ఎన్‌పీపీ గెలుపు
- 107 సీట్లు గెలుచుకున్న ఎన్‌పీపీ కూటమి
- కుటుంబ పాలన పార్టీలకు చెక్ పెట్టిన అనుర కుమార దిసానాయకే


వివరాలు-6లో

## గత ప్రభుత్వ అప్పులు, తప్పులే

# రాష్ట్రానికి శాపం

- అడ్డగోలు దోపిడీ కోసం వ్యవస్థలను సర్వనాశనం చేశారు
- స్కాముల కోసమే స్కీములు అమలు చేశారు
- ఇప్పటికి తేలింది రూ.9,74,556 కోట్ల అప్పులు...తవ్వితే ఇంకెంత ఉంటాయో?
- అసమర్ధపాలనలో ప్రజల తలసరి ఆదాయం తగ్గింది...తలసరి ఖర్చు పెరిగింది
- 2018-19 నాటికి 13.5 శాతం ఉన్న గ్రోత్ రేట్ 2023-24 నాటికి 10.6 శాతానికి తగ్గింది
- శాసన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

గత ప్రభుత్వ తప్పులు, అప్పులు, పాపాలు, నేరాలే రాష్ట్రానికి శాపంగా మారాయి. అసమర్ధ పాలన, అభివృ్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజా సపంద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాముల కోసమే స్కీములు పెట్టి చరిత్రలో లేని విధంగా రాష్ట్రాన్ని దోచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చాలంటే మరింత శ్రద్ధ పెట్టాల్సి ఉంది. రాత్రికి రాత అద్భుతాలు జరుగుతాయని అనుకోవడం లేదు. ఒక్కో ఇటుకా పేర్చుతూ ముందుకెళ్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో వెలికితీశాం. అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అప్పులు, గత ప్రభుత్వ తప్పులు, నేరాలు, విధ్వంసంపై సభలో సీఎం వివరించారు.



2 లో

## రేవంత్ దమ్ముంటే

# మాతో కొట్లాడు

- పేదలకు మాత్రం కష్టం కలిగించొద్దు
- రైతులకు అండగా ఉంటాం..ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తాం : కేటీఆర్

3 లో

## కూటమి ప్రభుత్వం హయాంలో

# గిరిజనులకు మహర్దశ

- వచ్చే ఐదేళ్లలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- గిరిజన గ్రామాలను రహదారులతో అనుసంధానం
- గిరిజన ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్గా సీఎం చంద్రబాబు : మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## లగచర్లలో భూములు లేని వారిని

# రెచ్చగొట్టారు

- బీఆర్ఎస్ నేతల హస్తంపై పోలీసులు వెలికితీస్తారు
- తప్పుచేసినవారిని ప్రభుత్వం వదిలిపెట్టదు
- మిగిలిన రైతులకు డిసెంబర్ లోపు పక్కాగా రుణమాఫీ చేస్తాం
- త్వరలో రైతు భరోసా ఒక కిస్తీ చెల్లిస్తాం : మంత్రి పొంగులేటి

లగచర్ల ఘటనలో తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిాస్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి శుక్రవారం పర్యటించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిా మాట్లాడుతూ.. స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు.



3 లో

## దక్షిణ కొరియాలోని హాన్ నది

## సందర్శించిన తెలంగాణ శాసన బృందం



మూసీ నది ప్రక్షాళనకు నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం విదేశాలకు వెళ్లి నదులను పరిశీలిస్తోంది. కొన్ని నెలల కిందట యూరప్ వెళ్లిన తెలంగాణ మంత్రులు, అధికారుల టీమ్ లండన్ లో థేమ్స్ నదిని పరిశీలించింది.

## శ్వేత పత్రం విడుదల చేయాలి

- 11నెలల్లో పన్నుల రూపంలో వచ్చింది ఎంత..? ప్రభుత్వం తెచ్చిన అప్పెంత?
- ప్రభుత్వం దివాళా తీసిందా..లేక పేదలు చదువుకోవద్దా
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్య



3 లో

## సమగ్ర సర్వేపై... తప్పుడు

# ప్రచారం మానుకోవాలి

- లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవు
- రైతులు పండించిన చివరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్


సోషల్ మీడియాలో సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.



3 లో

సర్వేలో ఎలాంటి బ్యాంక్ వివరాలు అడగటం లేదని స్పష్టం చేశారు. 87వేల ఎన్యుమారెట్‌లను పెట్టి సర్వే జరిపిస్తున్నామని అన్నారు.

## అంతే ఇంతే!



ఈసారి మనం ట్రిబుల్ బెడ్ రూంలు కట్టిద్దాం సార్

## నేటి నుంచి ఉచిత డీఎస్సీ

# కోచింగ్ సెంటర్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత
- 26 జిల్లా కేంద్రాల్లోనూ డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు
- 2 నెలల పాటు శిక్షణ..నెలకు రూ.1500ల చొప్పున స్టయి ఫండ్
- పుస్తకాల కోసం మరో రూ.1000 అందజేత
- త్వరలో ఆన్ లైన్‌లోనూ కోచింగ్ : మంత్రి సవిత

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల డీఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం సువర్ణావకాశం కల్పిస్తోంది. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వనుంది. దీనిలో భాగంగా నేటి నుంచి (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించనుంది. రాష్ట్రంలో ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.



2 లో

## పేద ప్రజలకు అన్యాయం చేయొద్దు



3 లో

- మూసీ బాధితుల సమస్యలు పరిష్కరించాలి
- అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు

## కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌తో

# సీఎం చంద్రబాబు భేటీ

- ఏడీబీ ఇస్తున్న రూ.15 వేల కోట్ల రుణం చర్చ

శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి ఢిల్లీ చేరుకున్న చంద్ర బాబు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యా రు. రాజధాని అమరావతికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ ఇస్తున్న రూ.15వేల కోట్ల రుణం తదితర అంశాలపై ఆర్థిక మంత్రితో చంద్రబాబు చర్చించినట్టు సమాచారం.



2 లో

## సమాజాన్ని విభజిస్తున్నది

# ప్రధానే



- ఉద్యోషాలు రెచ్చగొడుతున్నది ప్రధాని మోడీనే
- అధికార మహాయుతిపై ఎన్సీపీ(ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ తీవ్ర విమర్శలు
- ఎన్సీపీలో చీలిక ఏర్పడినా తమ వర్గానిదే గెలుపని ధీమా

వివరాలు-6లో

## పత్రికలు నైతికపరమైన, న్యాయమైన, బాధ్యతాయుతమైన కార్యకలాపాలు చేపట్టాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడంలో భాగంగా పత్రికలు నైతికపరమైన, న్యాయమైన, బాధ్యతాయుతమైన కార్యకలాపాలను చేపట్టాలి. వ్యక్తుల ప్రయోజనాల కోసం కాక వ్యవస్థలను పటిష్టపరిచి ప్రజలకు ఉపయోగ పడేలా ప్రెస్ పనిచేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి కోరారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆయన పత్రికలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రపంచంలో పాత్రికేయ రంగం సమగ్రతతో వ్యవహరించి, నిజాలను చెప్పడం, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడాన్ని స్ఫూర్తిమంతంగా సమాజంలోకి తీసుకు వెళ్ళాలి. పత్రికా స్వేచ్ఛ పదు గురికి ఉపయోగపడేలా ఉండాలి తప్ప దాన్ని అవకాశంగా తీసుకుని నచ్చిన రాతలతో తనదైన భాష్యం చెప్పడం గర్హనీయం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మంచి ప్రభుత్వాలు నడువుతున్న తరుణంలో వాటికి చేయుతనిచ్చేలా పత్రికలు, విలేకరులు సమాచారాన్ని అందించాలి తప్ప తమదైన భావాలను ప్రజలపై రుద్దకూడదు. సోషల్ మీడియా వెల్లువలో నిజం, అబద్ధం మధ్య ఉన్న సన్నని గీతను గుర్తించలేని పరిస్థితి ఉంది. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయ సమగ్రత ప్రాముఖ్యత, వాస్తవాలను ఖచ్చితంగా అందించడం, సమతుల్య దృక్పథాలను అందించడం, పక్షపాతం లేదా సంబంధం లేని వ్యక్తుల ప్రభావం లేకుండా సత్యాన్ని వెలికితీసే గురుతర బాధ్యత గురించి అందరూ ఆలోచించాలి. జర్నలిస్టుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

గత ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించడం గమనించాం. అప్పుడు ఆరంభ శూరత్వంతో ప్రారంభించి ఆపేసిన పనులును మేము ముందుకు తీసుకువెళుతున్నామని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేస్తున్నామని ప్రకటించారు.

# గత ప్రభుత్వ అప్పులు, తప్పులే రాష్ట్రానికి శాపం

● అడ్డగోలు దోపిడీ కోసం వ్యవస్థలను సర్వనాశనం చేశారు ● స్కాముల కోసమే స్కీములు అమలు చేశారు ● ఇప్పటికి తేలింది రూ.9,74,556 కోట్ల అప్పులు...తవ్వితే ఇంకెంత ఉంటాయో? ● 1995 నాటి ప్రభుత్వంలో కూడా ఇంతటి దారుణ పరిస్థితులు లేవు ● సమస్యలు అధిగమించి ఒక్కో ఇటుకా పేర్చుతూ రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తున్నాం ● రాత్రికి రాత్రి అద్భుతాలు జరుగుతాయని చెప్పడం లేదు ● రాష్ట్ర ఆదాయం పెంచేందుకు గత ఐదేళ్లలో ఒక్క కార్యక్రమం కూడా చేయలేదు ● అసమర్ధపాలనలో ప్రజల తలసరి ఆదాయం తగ్గింది...తలసరి ఖర్చు పెరిగింది ● 2018-19 నాటికి 13.5 శాతం ఉన్న గ్రోత్ రేట్ 2023-24 నాటికి 10.6 శాతానికి తగ్గింది ● శాసన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ప్రభుత్వ తప్పులు, అప్పులు, పాపాలు, నేరాలే రాష్ట్రానికి శాపంగా మారాయి. అసమర్ధ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజా సపంద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాముల కోసమే స్కీములు పెట్టి చరిత్రలో లేని విధంగా రాష్ట్రాన్ని దోచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చాలంటే మరింత శ్రద్ధ పెట్టాల్సి ఉంది. రాత్రికి రాత అద్భుతాలు జరుగుతాయని అనుకోవడం లేదు. ఒక్కో ఇటుకా పేర్చుతూ ముందుకెళ్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో వెలికితీశాం. అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అప్పులు, గత ప్రభుత్వ తప్పులు, నేరాలు, విధ్వంసంపై సభలో సీఎం వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...

**ప్రజల నమ్మకాన్ని నూటికి నూరు శాతం నిలబెడదాం**

ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే..వారి కోసం పని చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది...ప్రజలు గెలవాలంటే ఎన్డీయేను గెలిపించాలని ఎన్నికల ముందు ప్రజల్ని కోరాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పిలువునిస్తే ముందుకొచ్చి ఓట్లేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్ తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు శాతం ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం. 1995లో సీఎం అవ్వకముందు యేడాది పాటు ఆర్థిక శాఖా మంత్రిగా చేశాను. ఆనాడు కూడా ఇప్పుడున్న పరిస్థితులు లేవు. నాడు కూడా ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. సవాల్ గా తీసుకుని పాలన కొత్తపుంతలు తొక్కించాం. 1995 నాటి పాలన ఒక మోడల్. కష్టాల నుండి బయటకు తీసుకురావడమే కాకుండా రాష్ట్రానికి గట్టి వునాది వేసి ముందుకెళ్లాం. 2014లో విభజన జరిగిన తీరు మనమంతా చూశాం. రాష్ట్రానికి ఆదాయం లేదు, కనీసం పెన్షన్లు...జీతాలు వస్తాయా అని భయపడిన రోజులు ఉన్నాయి. 2014లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేశాయి. ప్రజల సహకారంతో, అనుభవంతో సమర్ధవంతంగా పని చేశాం. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంటే అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. విభజనతో రాజధాని లేని పరిస్థితి ఏర్పడింది. 33 వేల ఎకరాలను 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 72 శాతం మేర పోలవరాన్ని పూర్తి చేశాం...టీడీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చి ఉంటే 2021 నాటికే పూర్తయ్యేది. 13.5 శాతం గ్రోత్ రేట్ సాధించాం. పెట్టుబడులు, పథకాలు, పాలసీలతో దేశ దృష్టిని ఆకర్షించాం. కానీ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి విధ్వంసం చేశారు. ఆ విధ్వంస పరిస్థితులు అర్థం చేసుకోవడానికే నాలుగైదు నెలల సమయం పట్టింది. కనీసం ఒక్క శాఖపైనా శ్వేతపత్రాలు విడుదల చేయకపోవడమే కాకుండా కాగ్ కు కూడా లెక్కలు ఇవ్వలేదు. ఆడిటింగ్ చేయించకుండా ఇష్టానుసారంగా చేశారు. రాష్ట్రంలో విభజన వల్ల జరిగిన నష్టం కంటే గత ఐదేళ్లలోనే ఎక్కువ జరిగింది. విధ్వంసం, అరాచకాలు, అసమర్ధ, చీకటి పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కివెళ్లేలా చేశారు. రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెతీశారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజల కోసం పని చేసి ప్రజల పక్షాన నిలబడ్డాం.

**దొరికిన కాడికి దోచేశారు**


గత ప్రభుత్వం చేసిన విధ్వంసం, దోపిడీని వినూత్నంగా చేసింది. రాజకీయ నాయకుడు ఇలా కూడా దోపిడీ చేసి తప్పించుకుంటారని కలలో కూడా అనుకోలేదు. దొరికినకాడికి దోచేశారు. తప్పుడు పనులకు వ్యవస్థలను వాడుకుని నాశనం చేశారు. ప్రజాధనాన్ని దుబారా చేశారు. రాజధాని నిర్మాణం ఆపేశారు. మేటీ నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుదని అందరూ అనుకున్నారు. లక్ష కోట్లు ఖర్చు అవుతందుని తప్పుడు ప్రచారం చేశారు. ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు....రైతులు ఇచ్చిన భూముల్లో 10 వేల ఎకరాలు మిగులుతుంది. దాన్ని విక్రయిస్తే రాజధాని నిర్మాణం జరిగిపోతుందని చెప్తే వినిపించుకోలేదు. జీవనాడి పోలవరంను పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి కరవు రాదని పని చేశాం. కానీ దయాఫ్రం వాల్ ను దెబ్బతీశారు. ఏజన్సీ, అధికారులను మార్చి ప్రాజెక్టును గాలికొదిలేశారు. రెండేళ్ల పాటు ప్రాజెక్టును అసలు పట్టించుకోలేదు.

**విద్యుత్ రంగంలో రూ.1.29 లక్షల కోట్ల నష్టం**

ప్రభుత్వ టెర్రరిజంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలోని పరిశ్రమలు తరలిపోయాయి. రూ.1.29 వేల కోట్లు విద్యుత్ రంగంలో నష్టం వచ్చింది. సోలార్, విండ్ తో చేసుకున్న ఒప్పందాల ప్రకారం విద్యుత్ తీసుకోలేదు...కోర్టు తీర్పుతో రూ.9 వేల కోట్లు అప్పనంగా ఇవ్వాల్సి వచ్చింది. రూ.7.91 పైసలు పెట్టి బయట మార్కెట్ లో విద్యుత్ కొన్నారు. తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేశారు. 40 లక్షల మంది భవన నిర్మాన కార్మికులు ఆధారపడిన ఇసుకను దోచుకున్నారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోచుకున్నారు. ఇక మద్యం పాలసీ అయితే ఇప్పటికీ అర్థం కావడం లేదు. మద్యం తయారు చేసే కంపెనీలను బెదిరించి బలవంతంగా లాక్కుని సొంత బ్రాండ్లు తయారు చేశారు. వాళ్లే తయారు చేయడం, షాపులకు పంపిణీ చేయడం, అమ్మకం కూడా వాళ్లే చేశారు. ఆన్ లైన్ నగదు విధానం లేకుండా చేశారు. తాడేపల్లి ప్యాలెస్ కు కలెక్షన్ సొమ్ము వచ్చేది. మొన్నటిదకా రాష్ట్రంలో సైకో బ్రాండ్స్ దొరికేవి...కానీ ఇప్పుడు ప్రపంచంలోని అన్ని బ్రాండ్లు లభిస్తున్నాయి. పన్నులు లెఫ్ట్ అండ్ రైట్ వాయించారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీశారు. శాంతి భద్రతలు ఇలా కూడా చేశారు. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా పోలీస్ వ్యవస్థను ఉపయోగించారు. ఆస్తులను ధ్వంసం చేశారు...తోటలు నరికేశారు..భూములు కబ్జా చేశారు. భూములను 22ఏ కింద మార్చి...వారి పేరుపై మార్చుకోగానే తొలగిస్తారు. కరోనా రాకుండా ఉండేందుకు డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే...వేధించి పిచ్చివాన్ని చేసి నడిరోడ్డుపై పడేసి చనిపోయేలా చేశారు. కాపాడాలని ఎంత ప్రయత్నించినా కాపాడలేకపోయాం.

**ఐదేళ్లలో మూలధన వ్యయం సున్నా**

ఐదేళ్లలో మూలధన వ్యయం తగ్గించారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలు పడిపోయాయి. ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా గుంతల పూడ్చివేతకు ఖర్చు చేయలేదు. వ్యక్తి ఐపీ పెడితే అప్పులోళ్లు వచ్చినట్లు ఏపీ పరిస్థితి తయారైంది. ఆర్థిక ఉగ్రవాదం సృష్టించారు. పొలానికి అడవి నుండి పందులు వస్తాయి...తిన్నంత తిని పోతూ పోతూ నాశనం చేసి వెళ్తాయి. అదే విధంగా రాష్ట్ర పరిస్థితిని కూడా గత పాలకులు మార్చారు. అడవి పందులు విధ్వంసం చేస్తే మళ్లీ పంట వేసుకునే అవకాశం ఉంటుంది..కానీ వాళ్లు చేసిన విధ్వంసంతో ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. ప్రజలు నమ్మి ఓట్లేసినందుకు దుర్మార్గంగా వ్యవహరించారు. ఆదాయం సృష్టించడానికి ఒక్క పని కూడా చేపట్టలేదు. పెట్టబడులు పెట్టేవారిని తరిమేశారు...నమ్మకం కోల్పోయేలా చేశారు. ఎన్డీయే గెలవకపోతే ఉన్న రెండుమూడు ఎకరాల భూమి అమ్ముకుని వెళ్లిపోయే పరిస్థితి ఉండేదని ప్రజలు భావించారు.



ప్రపంచంలోని తెలుగువారంతా ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు వేశారు.

**సొంత పత్రికకు ప్రజాధనం తగలేశారు**

రూ.430 కోట్లతో రుషికొండపై ప్యాలెస్ నిర్మించుకున్నారు. ఆ బిల్డింగులు చూసి నాకే కళ్లు తిరిగాయి. ప్రభుత్వ ధనంతో ప్యాలెస్ లు కడతారా.? సిగ్గూఎగ్గూ లేకుండా కుటుంబ సభ్యులకు కూడా ప్యాలెస్ లు కట్టుకున్నారు. రుషికొండపై 7 బ్లాకులు కట్టారు. పర్యావరణాన్ని విధ్వంసం చేశారు. ఎన్జీటీ, హైకోర్టు, సుప్రీం కోర్టు మొట్టికాయలు చేసినా తప్పుడు సమాచారం ఇచ్చి కోర్టులను మభ్యపెట్టారు. కోట్లు కుమ్మరించి ప్యాలెస్ కట్టుకున్నారు కానీ దానిలోకి వెళ్లలేకపోయారు. రూ.750 కోట్లతో సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకున్నారు. వాటిని తొలగించడానికి రూ.30 కోట్ల దాకా ఖర్చు అయింది. ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేశారు...కోర్టు ఆదేశాలతో వాటిని తొలగించడానికి వేల కోట్లు తగలేశారు. రూ.400 కోట్లు సొంత పత్రిక సాక్షికి ప్రకటనల రూపంలో ఇచ్చుకున్నారు. ప్రజాధనంతో వాలంటీర్ల ద్వారా సాక్షి పత్రికను కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చుకున్నారు.

**కన్నతల్లిపై అసభ్యకర పోస్టింగులు పెట్టించే వాళ్లు మనుషులా...పశువులా..?**

ఇక సోషల్ మీడియా సైకోలను తయారు చేశారు. కన్నతల్లిపైనా అసభ్యకర పోస్టింగులు పెట్టించే పరిస్థితికి వచ్చారంటే ఏమనుకోవాలి.? కన్నతల్లి శీలాన్ని శంకించే పరిస్థితి ఉందంటే వాళ్లు మనుషులా...పశువులా..? తల్లి వ్యక్తిత్వాన్నే హననం చేసేవారికి మనం ఒక లెక్కా.? ఎన్డీయే కూటమిలోని నేతలు, కార్యకర్తలు ఎవరూ అసభ్య పోస్టులు పెట్టరు...ఒకవేళ పెడితే కఠినంగా శిక్షిస్తాం. ఆడబిడ్డలు గౌరవంగా బతికేలా చేస్తాం. రాబోయే రోజుల్లో ఏ ఆడబిడ్డా అవమాన పడటానికి వీల్లేదు. చట్టానికి పదును పెట్టి కఠినంగా వ్యవహరిస్తాం. ఆర్గనైజ్డ్ క్రైమ్ చేశారు. రాజకీయంలో అవినీతి చూసి ఉంటాం...కానీ అవినీతి, అక్రమాలకే రాజకీయాల్లోకి వచ్చిన వారిని చూస్తున్నాం.

# నేటి నుంచి ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభం

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ● 26 జిల్లా కేంద్రాల్లోనూ డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు ● 2 నెలల పాటు శిక్షణ..నెలకు రూ.1500ల చొప్పున స్టయి ఫండ్ ● పుస్తకాల కోసం మరో రూ.1000 అందజేత ● త్వరలో ఆన్ లైన్‌లోనూ కోచింగ్ : మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల డీఎస్సీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం సువర్ణావకాశం కల్పిస్తోంది. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వనుంది. దీనిలో భాగంగా నేటి నుంచి (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించనుంది. రాష్ట్రంలో ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకంగా సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ నిర్వహణపై సంతకం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయించారన్నారు. ఈ నేపథ్యంలో వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కేంద్రాల ద్వారా డీఎస్సీ పరీక్షలకు సిద్ధమయ్యే వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు ఆర్థిక దన్ను కలిగిస్తూ, సబ్జెక్టుల వారీగా నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణివ్వాలని నిర్ణయించామన్నారు. నేటి నుంచి (శనివారం) రాష్ట్ర వ్యాప్తంగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. గుంటూరులో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ముఖ్య అతిథుల సమక్షంలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.

**శిక్షణా సమయంలో స్టయిఫండ్ :** రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని మంతరి సవిత వెల్లడించారు. ఈ కోచింగ్ సెంటర్లలో బీసీలతో ఇతర సామాజిక వర్గాలకుచెందని అభ్యర్థులకు కూడా ఉచిత శిక్షణ ఇవ్వనున్నామన్నారు. బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం చొప్పున సీట్లు కేటాయించామన్నారు. వారితో పాటు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు మరో 10 శాతం సీట్లు కేటాయించామన్నారు. 2 నెలల పాటు సాగనున్న ఈ ఉచిత డీఎస్సీ కోచింగ్ సమయంలో అభ్యర్థులకు నెలకు 1500 రూపాయి చొప్పున స్టయి ఫండ్ అందజేయనున్నామన్నారు. మెటీరియల్ కోసం మరో రూ.1000లు ఇవ్వనున్నామన్నారు.

**త్వరలో ఆన్ లైన్లోనూ కోచింగ్.. :** ఆఫ్ లైన్ తో పాటు ఆన్ లైన్ లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆఫ్ లైన్ లో అవకాశం లభించని వారితో పాటు ఆసక్తి చూపిన వారందరికీ ఆన్ లైన్ లోనూ ఉచిత శిక్షణివ్వనున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఈ వెబ్ సైట్ లో సబ్జెక్టుల వారీగా నిపుణులైన వారితో క్లాసుల నిర్వహిస్తున్నామన్నారు. క్లాసులతో పాటు పాత క్వశ్చన్ పేపర్లు, మోడల్ పేపర్లు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. బీఈడీ అర్హతతో



పాటు టెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికే ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇవ్వనున్నామని మంత్రి తెలిపారు.

ఆన్ లైన్ అభ్యర్థులకు తమ కిష్టమైన సమయాల్లో క్లాసులు వినే అవకాశం కలిగేలా వెబ్ సైట్ ను రూపొందిస్తున్నా మన్నారు. ఆన్ లైన్ కోచింగ్ తో గృహిణులకు, ప్రైవేటు, ప్రభుత్వ రంగంలో పనిచేసే పార్ట్ టైమ్ ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఆఫ్ లైన్...ఆన్ లైన్...ఏదో ఒకే విధానంలో మాత్రమే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అవకాశం ఇవ్వనున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి సవిత వెల్లడించారు.

# కూటమి ప్రభుత్వం హయాంలో గిరిజనులకు మహర్దశ

● వచ్చే అయిదేళ్లలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ● గిరిజన గ్రామాలను రహదారులతో అనుసంధానం ● కేంద్ర, రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకునేలా గిరిజనులకు ప్రోత్సాహం ● గిరిజన ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్గా ముఖ్యమంత్రి చంద్రబాబు ● భగవాన్ బిర్సా ముండా జీవితం భావితరాలకు ఆదర్శం ● కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వ హయాంలో గిరిజనులకు మహర్దశ అని.. వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాలు-2024ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నేతలు తదితరులతో కలిసి శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభించారు. గిరిజనుల సంప్రదాయ నృత్యం థింసాతో అతిథులకు గిరిజన మహిళలు స్వాగతం పలికిన అనంతరం.. గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండాతో పాటు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బీహార్లోని జమూయ్లో ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో దేశ ప్రధాని ఇచ్చిన సందేశాన్ని వర్చువల్గా తిలకించిన అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక వీరునిగానే కాకుండా న్యాయం, సమానత్వం కోసం పోరాడిన బిర్సా ముండా వంటివారి జీవితం ఆదర్శప్రాయమని.. వారి ఆశయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. అవమానాలను అణగదొక్కుకొని, ఆత్మాభిమానాన్ని అలంకరించుకొని బిర్సా ముండా స్వేచ్ఛకోసం పోరాడి.. ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరుల కృషిని స్మరించుకునేందుకు, మన సాంస్కృతిక వారసత్వాన్ని, జాతీయ గౌరవ పరిరక్షణకు ప్రధాని 2021లో బిర్సా ముండా జయంతి అయిన నవంబర్ 15ను జనజాతీయ గౌరవ దివస్-గిరిజన స్వాభిమాన ఉత్సవాలను ప్రకటించడం జరిగిందన్నారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద నేడు ప్రధానమంత్రి దాదాపు రూ. 6 వేల కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి సంబంధించి 50 మల్టీ పర్పస్ కేంద్రాలను రూ. 30 కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. 100మందికి పైబడిన జనాభా ఉన్న గిరిజన గ్రామాలన్నింటినీ రహదారులతో అనుసంధానం చేయడం జరుగుతుందని.. ప్రతి గిరిజన గ్రామానికి పక్కా ఇళ్లు, తాగునీటి కుళాయిలు, అంగన్వాడీ కేంద్రాలు, సౌర విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రి సారథ్యంలో గిరిజనుల సమగ్రాభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందని.. అరకు కాఫీకి ముఖ్యమంత్రి కృషివల్లే జాతీయస్థాయి గుర్తింపు లభించిందని.. వివిధ గిరిజన ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్గా ఉంటూ వాటికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకునేలా గిరిజనులను ప్రోత్సహించనున్నట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చేసుకొని కృషిచేస్తున్న ముఖ్యమంత్రి: రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నారని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఎందరో గిరిజన వీరులను స్మరించుకునేందుకు ఈ ఉత్సవాలు వీలుకల్పిస్తున్నాయన్నారు. గౌరవ నందమూరి తారకరామారావు మొదటిసారిగా గిరిజనుల ఉనికిని గుర్తించి వారి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాల ద్వారా ఎనలేని కృషిచేశారని పేర్కొన్నారు. ఇదేవిధంగా రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తున్నారన్నారు. రహదారులతో అనుసంధానం కోసం రూ. 2,500 కోట్లు ప్రకటించారన్నారు. ఫీడర్ అంబులెన్సులు, అంబులెన్సుల వ్యవస్థను పటిష్టపరచి మారుమూల ఆదివాసీ గ్రామానికి సైతం మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం హయాంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధితో ముడిపడిన 18 పథకాలను నిర్వీర్యం చేశారని.. మళ్లీ వీటిని ఇప్పుడు వునరుద్ధరించి, వారిని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. 95 గిరిజన మండలాల్లో తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, రహదారులు వంటి అయిదు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టిపెడుతున్నట్లు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఏకలవ్య స్కూళ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సొంత నియోజకవర్గం సాలూరు పరిధిలో గిరిజన విశ్వవిద్యాలయం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని.. త్వరలోనే ఈ వర్సిటీ ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు సీహెచ్సీల్లో మాత్రమే అందుబాటులో ఉన్న మలేరియా, ఫైలేరియా, రక్తహీనత మందులు పీహెచ్సీల్లోనూ అందుబాటులో ఉండేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని.. ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. జనజాతీయ గౌరవ దివస్, ప్రధానమంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్, ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమాల ఔన్నత్యాన్ని, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్లా, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు వివరించారు.

## కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌తో ముగిసిన సీఎం చంద్రబాబు భేటీ



ఢిల్లీ: ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి ఢిల్లీ చేరుకున్న చంద్ర బాబు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యా రు. రాజధాని అమరావతికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ ఇస్తున్న రూ.15వేల కోట్ల రుణం తదితర అంశాలపై ఆర్థిక మంత్రితో చంద్రబాబు చర్చించినట్లు సమాచారం. నిర్మలా సీతారామన్‌తో భేటీ ముగిసిన తర్వాత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్‌తో సీఎం సమావేశమావేశమయ్యారు. . శనివారం ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ నిర్వహిస్తున్న లీడర్‌షిప్ సమ్మిట్‌లో సీఎం పాల్గొననున్నారు. కార్యక్రమం అనంతరం ఢిల్లీ పర్యటన ముగించుకుని మధ్యాహ్నం మహారాష్ట్రకు వెళ్లనున్నారు. మహారాష్ట్రలో రెండు రోజులపాటు ఎన్డీఏ తరవున ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.

## జగన్ ఢిల్లీకి వెళ్లింది కేవలం వ్యక్తిగత పనుల కోసమే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు. వైసీపీ సర్పంచులు ఉన్న చోట నిధులు ఇవ్వకపోవడంతో రూ. 1450 కోట్లు గ్రామాలకు అందించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం చివరకు చిన్న పిల్లల చిక్కీల్లోనూ రూ.175 కోట్లు బకాయిలు పెట్టిందని అన్నారు. రహదారులకు రూ.810 కోట్లు కూటమి ప్రభుత్వంలో కేటాయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒకటో తేదీన ఉద్యోగులకు జీతం ఇవ్వడం మర్చిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు మేలు చేశామని ఉద్ఘాటించారు. అమరావతికి ఇచ్చిన రూ. 15వేల కోట్లు అప్పుగా తెచ్చామో, గ్రాంటా అనేది కేంద్ర ప్రభుత్వం చెబుతుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఢిల్లీకి వెళ్లారంటే వారి వ్యక్తిగత కేసుల కోసమేనని ఆరోపించారు. రైల్వేజోన్‌కు త్వరలోనే భూమి పూజ చేయిస్తామని తెలిపారు. రూ. 55 వేల కోట్ల జాతీయ రహదారిని రెండున్నరేళ్లలో పూర్తిచేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం డివెల్యూషన్‌లో రూ. 5700 కోట్లు అధనంగా ఈసారి వచ్చిందని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల ప్రతి ఢిల్లీ పర్యటన ఏదో ఒక లబ్ధిని రాష్ట్రానికి కలుగ జేస్తోందని తెలిపారు. కేన్సర్‌పై అవగాహనతోపాటు స్కీనింగ్‌కు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దళిత విద్యార్థులకు నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు. బడ్జెట్ పెట్టలేదు పెట్టలేదని పదేపదే వైసీపీ నేతలు అన్నారు. అసలు బడ్జెట్ పెట్టడానికి వీలు లేని విధంగా ఆర్థిక పరిస్థితిని మీరు దిగజార్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో పాలసీలు రాష్ట్ర అభివృద్ధికి ప్రతికూలంగా పనిచేశాయి. అభివృద్ధి కోసం అప్పులు చేయాలి తప్ప సంక్షమం కోసం అప్పులు చేయడం సరికాదు. చంద్రబాబు నాయుడు అధికారంలో దిగిపోయిన రోజు అప్పులు రూ. 3 లక్షల 75 వేల కోట్లు. జగన్ ప్రభుత్వం దిగిపోయినప్పుడు ఉన్న అప్పులు రూ. 9లక్షల 70 వేల కోట్లు అంటే దాదావు రూ.10 లక్షల కోట్లు. అప్పులు వివిధ పద్దుల కింద ఉంటాయి ఒకే చోట ఉండవు. తెచ్చిన ప్రతి రూపాయిలో 60శాతం మూలధన వ్యయంగా టీడీపీ హయాంలో పెట్టాం. జగన్ తెచ్చిన అప్పుల్లో 22 శాతం మూలధన వ్యయానికి ఖర్చు చేశారు. లెక్కల్లోకి వెళ్తే అది 15శాతమే ఉంది. రూ. 1600 కోట్లతో పట్టిసీమ కడితే అయిదేళ్లలో రూ. 44 వేలకోట్లు అది రైతాంగానికి తెచ్చిపెట్టింది. వైసీపీ ప్రభుత్వానికి వ్యక్తిగత సంపదను పెంచడం మాత్రమే తెలుసు. రాష్ట్ర సంపదను పెంచడం వారి ఉద్దేశం కాదు అని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

## ఇలాంటి పిచ్చి లేఖలు రాయడం మానుకోండి రెడ్డి గారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం నారా చంద్రబాబు నాయుడుకు కావు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం తాజాగా లేఖ రాశారు. ఈ లేఖపై టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తనదైన శైలిలో స్పందిస్తూ.. ముద్రగడ్డకు శుక్రవారం బహిరంగ లేఖాస్త్రం సంధించారు. దయ చేసి ఇప్పటికైనా ఇలాంటి పిచ్చి లేఖలు రాయడం మానుకోండి రెడ్డి గారంటూ.. ముద్రగడ పద్మనాభానికి బుద్దా వెంకన్న హితవు పలికారు. గౌరవమైనా దక్కుతుందని సూచించారు.

**ముద్రగడకు ప్రశ్నల వర్షం..**

ఎదుటి వారు బాగుంటే చూడలేని అసూయా పరులు ముద్రగడ పద్మనాభ రెడ్డి గారికి నమస్కారాలంటూ బుద్ధా వెంకన్న.. ఈ లేఖను ప్రారంభించారు. సీఎం చంద్రబాబు నాయుడు.. అధికారం కోసం కాకుండా ప్రజల కోసం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే చంద్రబాబు నాయుడు రూ. 3 వేల పింఛన్.. రూ. 4 వేలు చేసిన విషయం మీకు తెలియదా రెడ్డి గారు అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఇది.. మీ జగన్ రెడ్డి ఇచ్చిన హామీ రూ. 2 వేలు నుంచి రూ. 3 వేలు చేస్తానని.. వాయిదా పద్ధతిలో పెంచిన విషయం మీకు తెలియదా?.. ఆ సమయంలో మీరు ఎందుకు నాటి సీఎం వైఎస్ జగన్‌కు లేక రాయలేదు?.. ఇక దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మీ వాళ్ళకి కనబడలేదా రెడ్డి గారు?.. సీఎం చంద్రబాబు శ్రీకాకుళం జిల్లాలో.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పశ్చిమ గోదావరి జిల్లాలో గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం మీకు కనబడలేదా రెడ్డి గారు? అంటూ ముద్రగడపై బుద్దా వెంకన్న ప్రశ్నల వర్షం కురిపించారు. అవి చూడకపోతే.. ఒక సారి యూట్యూబ్‌లో మళ్లీ చూడాలని ఆయనకు సూచించారు.

**ఓర్వ లేక ఇలా..**

ఎప్పుడు నా జాతి నా జాతి అని మాట్లాడే మీరు పవన్ కళ్యాణ్‌ని ఈ స్థాయిలో చూసే సరికి ఓర్వ లేక ఇలా మాట్లాడుతున్నారని ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఇక విశాఖపట్నంలో స్టీల్ ప్లాంట్ కోసం సీఎం చంద్రబాబుతోపాటు కూటమి నాయకులు మీ లాగా లేఖలు రాయన్నారు. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అంటూ ఉద్యమం సాగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంతో స్టీల్ ప్లాంట్ అంశం మాట్లాడి.. ఎక్కడ ఎటువంటి అన్యాయం జరగకుండా యధావిధిగా ఆ సంస్థ పని చేసేలా చేస్తారని స్పష్టం చేశారు. మీరు తొందరపడి లేఖలో సున్నితమైన విషయాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం కరెక్ట్ కాదు అంటూ ముద్రగడకు బుద్దా సూచించారు.

## సీనియర్ సిటిజన్లకు టికెట్ ధరలో 25 శాతం రాయితీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీనియర్ సిటిజన్లకు ఏపీ ఎస్ ఆర్టీసీ రాయితీ ఇవ్వనుంది. ప్రయాణ ఛార్జీలో 25 శాతం రాయితీని కల్పించనున్నట్టు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఏ ఆర్టీసీ బస్సులోనైనా ఈ రాయితీతో ప్రయాణించే వీలు కల్పించింది. 60 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రయాణికులకు ఈ రాయితీ వర్తిస్తుంది. ప్రయాణ సమయంలో సీనియర్ సిటిజన్లు తమ వయస్సుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను కండక్టర్‌కు చూపించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డ్, సీనియర్ సిటిజన్ ఐడీ, పాన్ కార్డ్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్, రేషన్ కార్డుల్లో ఏ ఒక్కదాన్నయినా చూపించవచ్చు. ఏపీకి చెందిన ప్రయాణికులు మాత్రమే కాకుండా ఏ రాష్ట్రానికి చెందిన వాళ్లయినా సరే.. తమ వయస్సును నిర్ధారించే పత్రాలను చూపించి 25 శాతం రాయితీతో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. పల్లెవెలుగు మొదలుకుని ఏసీ స్లీపర్ బస్‌ల వరకూ అన్ని రకాల సర్వీసుల్లోనూ ఈ వెసలుబాటును అందుబాటులోకి తీసుకొచ్చారు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు.

# లగచర్లలో భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

● బీఆర్ఎస్ నేతల హస్తంపై పోలీసులు వెలికితీస్తారు
● తప్పుచేసినవారిని ప్రభుత్వం వదిలిపెట్టదు
● మిగిలిన రైతులకు డిసెంబర్ లోపు పక్కాగా రుణమాఫీ చేస్తాం
● త్వరలో రైతు భరోసా ఒక కిస్తీ చెల్లిస్తాం :మంత్రి పొంగులేటి

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: లగచర్ల ఘటనలో తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి శుక్రవారం పర్యటించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు. వారి ఫోన్లో ఏమాట్లాడారో చూసామని, భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు.. కలెక్టర్‌ను చంపాలని రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. పింక్ కలర్ అసలు నాయకుల పాత్ర ఉందో దాన్నంతా ప్రభుత్వం ఎక్స్ రే తీసినట్ట అంతా బయకు తీస్తదని ఆయన అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదని, గత ప్రభుత్వ నాయకుల్లా కాదు.. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలనేది మా ప్రభుత్వ చిత్తశుద్ధి అని ఆయన అన్నారు. సగం కట్టి వదిలేసిన ఇండ్లపై రివ్యూ చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు మంత్రి పొంగులేటి.

జనవరి నెల నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించిన ప్రతీ గింజ కొంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అంతేకాకుండా రైతుల కోసం అని కల్లాల బాట, మరో బాట అంటూ ఎవ్వరు పాదయాత్ర చేసి మోకాళ్లు అరగగొట్టుకోవాల్సిన పనిలేదని, డిసెంబర్ లోపు పక్కగా మిగిలిన రైతులకు రుణ మాఫీ చేస్తామని మంత్రి పోగులేటి హామీ ఇచ్చారు. మిగిలిన 13 వేల కోట్లు చెల్లిస్తామని, త్వరలో రైతు భరోసా ఒక కిస్తి చెల్లిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.



## సమగ్ర సర్వేపై...
# తప్పుడు ప్రచారం మానుకోవాలి

● లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవు ● రైతులు పండించిన చివరి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
● ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి
● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః సోషల్ మీడియాలో సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సర్వేలో ఎలాంటి బ్యాంక్ వివరాలు అడగటం లేదని స్పష్టం చేశారు. 87వేల ఎన్యుమారెట్‌లను పెట్టీ సర్వే జరిపిస్తున్నామని అన్నారు. ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే వల్ల ఎలాంటి నష్టం జరగదని అన్నారు. కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...దేశానికి దిక్సూచిగా సర్వే నిలబడుతుందన్నారు. సర్వే కావాలని కోరిన వారే నేడు కనబడటం లేదని చెప్పారు. సర్వేను అడ్డుకున్న వారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అందరికీ గ్రంథాలయ వారోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి పాల్గొన్నారు. "గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు చదువుకోవడానికి ఉపయోగపడేలా చేయాలి. ఈరోజు ఎంప్లాయ్‌మెంట్ క్యాలెండర్ విడుదల చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల్లో 45 వేల ఉద్యోగాలు ఇచ్చింది. చదివిన జ్ఞానం జీవితంలో ఏదో చోట ఉపయోగపడుతుంది. ప్రపంచంలో ఏం జరుగుతుంది అనేది తెలుసుకునే వేదిక గ్రంథాలయం. సిద్దిపేట గ్రంథాలయం రాష్ట్ర గ్రంథాలయాలకు దీటుగా అభివృద్ధి చేస్తాం.

నెహ్రూ ఐఐటీ, ఎయిమ్స్, విద్యాలయాలు, సాంకేతికత రంగంలో అభివృద్ధి చేయడం వల్లనే నేడు దేశం ముందుకు వెళ్తుంది. నెహ్రూ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. బ్రాంచ్ లైబ్రరీల సంఖ్య తక్కువగా ఉంది కావాల్సిన మెటీరియల్ అందించాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు



అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధాంతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

జిల్లాకో సీనియర్ అధికారిని నియమించి ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు బాగా పండాయని బీఆర్ఎస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదని చెప్పారు. 20 మంది డిఫల్టర్‌లు ఉన్నారు.. ప్రభుత్వ బకాయిలు చెల్లించి మీరు కొనుగోలులో పాల్గొనాలని కోరారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారు.. వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# ఆ గైడ్ లైన్స్ మార్చండి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డ రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు. 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారం కోల్పోయిన పార్టీ అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. "అన్ని గ్రామ పంచాయితీల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టం. వడ్లు ఆరపోసిన దగ్గర రైతులు ఆందోళన చేస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు ఉండొచ్చు. రాష్ట్రంలో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య పోరు ఉండొచ్చు. మీ ఆధిపత్య పోరు కోసం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేయొద్దు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారమే మేము ధాన్యం కొనాలి. మీకు రైతుల మీద ప్రేమ ఉంటే గైడ్ లైన్స్ మార్చండి..కృత్రిమ ఆందోళనతో శునకానందం పొందడం సరికాదు. సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చాక రైతు భరోసా ఇస్తాం. రైతులను ఇబ్బంది పెట్టే రాజకీయ క్రీడను పార్టీలు మానుకోవాలి" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు

**18 నుంచి 25 వరకు దరఖాస్తుల స్వీకరణ**

తెలంగాణ బ్యూరో[ప్రతినిది: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు కొనసాగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు, టీవీ న్యూస్ చానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు మరోసారి సభ్యత్వ నమోదు చేపట్టాలని సొసైటీ కార్యవర్గం నిర్ణయించిందని పేర్కొన్నారు. వారం రోజుల పాటు సభ్యత్వ నమోదు ఉంటుందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. స్థానిక వర్కింగ్ జర్నలిస్టుగా కనీసం ఐదేళ్ల సర్వీస్ ఆధారాల తో పాటు ప్రస్తుతం జర్నలిస్టుగా పని చేస్తున్నట్లు ధృవీకరణ పత్రం (ఐడీ కార్డు, అక్రెడిటేషన్ కార్డు లేదా మీడియా సంస్థ నుంచి అపాయింట్మెంట్ లెటర్) తో పాటు స్థానిక నివాస ధృవీకరణ (ఆధార్ కార్డు లేదా గ్యాస్ బిల్, కరెంట్ బిల్లు), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలనిసూచించారు. వీటితో పాటు 18 నుంచి 25వ తేదీ లోపల " గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ" పేరిట రూ.1550 బ్యాంక్ (డీడీ),రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు దరఖాస్తు జత చేయాలని కోరారు.

# పేద ప్రజలకు అన్యాయం చేయొద్దు

● మూసీ బాధితుల సమస్యలు పరిష్కరించాలి
● అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా
● సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... "సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా" అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. "మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. రేపు(శనివారం) రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నెరవేరిస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుంది" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. "రేవంత్ రెడ్డి తెలంగాణలో ఏం చేశారో చెప్పి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలి. నువ్వు సీఎం అయ్యాక చేసింది ఏంటంటే రెచ్చగొట్టే ప్రసంగాలు , విద్వేష పూరిత వ్యాఖ్యలు తప్ప ఏం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ తిట్టినా తిట్ల పురాణాన్ని రేవంత్ రెడ్డి , కేటీఆర్‌లకు అందించినట్లు ఉంది. కేసీఆర్ , రేవంత్ రెడ్డిలు నిరుద్యోగులకు ఏం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్ అయ్యారు. ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్ర రైతులకు హామీ ఇస్తున్నారు. కౌలు రైతులు , రైతు కూలీల హామీలు ఏమయ్యాయి. 11నెలల్లో ఎంతమందికి రుణామాఫీ చేశారు. పోలీసులు గతంలో ఫామ్‌హౌస్‌ల కోసం పని చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో



దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు.మజ్లిస్ ఆదేశాలకు తలొగ్గి రాహుల్ గాంధీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ నగర కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక్కడ ఇవన్నీ చాలవన్నట్లు మహారాష్ట్ర ప్రచారానికి రేవంత్ వెళ్తున్నారు. కలెక్టర్ల మీద దాడులు, రైతుల మీద కేసులు తప్పా రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేస్తుంది. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేసీఆర్ పుణ్యమా అని రూ. 8లక్షల కోట్లు అప్పు ఏర్పడింది. కేసీఆర్ , రేవంత్ రెడ్డి వైఖరీ ఓటు బ్యాంకు రాజకీయం చుట్టూ తిరుగుతుంది" అని కిషన్ రెడ్డి విమర్శించారు.

# శ్వేత పత్రం విడుదల చేయాలి

● 11నెలల్లో పన్నుల రూపంలో వచ్చింది ఎంత..? ప్రభుత్వం తెచ్చిన అప్పెంత? ● ప్రభుత్వం దివాళా తీసిందా..లేక పేదలు చదువుకోవద్దా
● నేడు కలెక్టరేట్లు, ఆర్డీవో, మండలాఫీసుల ముందు ధర్నా
● రాష్ట్ర విద్యార్థి సంఘం సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి పై శ్వేత పత్రం వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో పన్నుల రూపంలో వచ్చిన ఆదాయం ఎంత..? ప్రభుత్వం చేసిన అప్పులు ఎంత అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు వేల కోట్లు కేటాయిస్తున్న ప్రభుత్వం..పేద విద్యార్థుల పై ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల బకాయిలు రూ.5వేల కోట్లు చెల్లించాలని, పెరిగిన ధరల ప్రకారం విద్యార్థుల స్కాలర్‌షిప్ లో 5500 నుండి 20వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ నేడు 16న రాష్ట్రవ్యాప్తంగా కాలేజీ విద్యార్థులు తరగతులు బహిష్కరించి జిల్లా కలెక్టరేట్లు, ఆర్డీవో, ఎమ్మార్వో ఆఫీసుల ముట్టడి చేయాలని ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో రాష్ట్ర బీసీ విద్యార్థుల సంఘం సమావేశం జరిగింది. రామకృష్ణ, అధ్యక్షతన జరిగిన సమావేశంలో లకా వెంగళ రావు, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, అనంతయ్య, ఎంబీసీ అధ్యక్షుడు నిమ్మల వీరన్న, నందా గోపాల్, అళ్ళ రామకృష్ణ, రాజేందర్, ఉదయ్ నేత, యస్. రవి కుమార్ యాదవ్, మోదీ రాందేవ్, నాని ముదిరాజ్, బలరామ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఇంతవరకు స్కాలర్‌షిప్ ఫీజులకు ఒక్క రూపాయి బడ్జెట్ కూడా ఇవ్వలేదు. 14 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్లు ఇవ్వడానికి 4వేల కోట్లు బడ్జెట్ కేటాయించడం లేదు. కానీ కొందరు కాంట్రాక్టర్ల బిల్లులు వేల కోట్లు ఎలా పాస్ చేస్తున్నారని, విద్యార్థుల స్కాలర్‌షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత 11 నెలల కాలంలో ఎంత బడ్జెట్ పన్నుల రూపంలో, అప్పుల రూపంలో తెచ్చారు. ఏయే పద్ధతుల కింద ఎంత బడ్జెట్ ఖర్చుపెట్టారు. శ్వేతపత్రం జారీ చేయాలని కోరారు. మొత్తం బకాయిలు చెల్లించే వరకు విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక శాఖ వారు కాంట్రాక్టర్ల కె ఇస్తారు. దీని రహస్యం తెలియదు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని బకాయిలు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేశామన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించాలని అలాగే స్కాలర్‌షిప్ రేట్లను పెంచాలని గత 4నెలల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం తగురీతిగా స్పందించడం లేదని కృష్ణయ్య విమర్శించారు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదు. తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులకు 5500 నుండి 20 వేలకు పెంచాలని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రేవంత్ దమ్ముంటే
# మాతో కొట్లాడు

● పేదలకు మాత్రం కష్టం కలిగించొద్దు ● రైతులకు అండగా ఉంటాం.. ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తాం
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే మాతో కొట్లాడు.. రాజకీయంగా తలపడు కానీ పేదలకు మాత్రం కష్టం కలిగించొద్దు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. లగచర్ల రైతులపై నమోదు చేసిన కేసులన్నీ రద్దు చేసి, వెంటనే వారిని జైళ్ల నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతులతో ములాఖత్ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ శివార్లలో ఫార్మాసిటీ కేసీఆర్ పెడితే రేవంత్ వాళ్ల కుటుంబ సభ్యుల కోసం మార్చారు. లగచర్లతో పాటు సంగారెడ్డి జిల్లా న్యాలకల్‌లో కూడా రైతులు పోరాటం చేస్తున్నారు. కేసీఆర్ మీకు అండగా ఉంటారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటాం.. ఈ ప్రభుత్వానికి తప్పకుండా పేదవాడి ఉసురు తగులతది. 30, 40 కిలోల బరువు లేని పిల్లలు కలెక్టర్‌పై హత్యాయత్నం చేశారని కేసులు పెట్టడానికి మనసు ఎలా ఒప్పింది రేవంత్ రెడ్డి..? చేతనైతే మాతో కొట్లాడు. రాజకీయంగా మాతో తలపడు. పేదలకు కష్టం కలిగించొద్దు. ఈ కేసులన్నీ రద్దు చేసి రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. రైతులకు, పేదలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. గర్భిణి అయిన జ్యోతిని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రేపు హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తుంది. పేద వర్గాలకు అండగా నిలబడడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని కేటీఆర్ స్పష్టం చేశారు.

**ఇప్పుడు కొడంగల్ తిరగబడ్డది.. రేపు తెలంగాణ తిరగబడతది...**

ఇప్పుడు కొడంగల్ తిరగబడ్డది.. రేపు తెలంగాణ తిరగబడతది అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. మేం అధికారంలోకి వచ్చాన నిన్ను ఏం చేయాలో మాకు తెలుసు అని రేవంత్‌ను హెచ్చరించారు. తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు, సిగ్గులేకుండా రాజకీయ రంగు పులిమి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు రేవంత్ రెడ్డి. అరెస్టు అయిన వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు ఉన్నారు. రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలు పెట్టారు. కొడంగల్ ఎస్సై, సీఐ, వికారాబాద్ ఎస్పీ కలిసి మూడు గంటల పాటు కొట్టారు. బాధితుల కాళ్లు చేతులు కమిలిపోయి ఉన్నాయి. మెజిస్ట్రేట్ ముందు మిమ్మల్ని కొట్టినట్టు మీరు చెప్తే మళ్లీ కొడుతాం.. మీ ఇంటోళ్లను కూడా కొడుతామని హెచ్చరించారట. అమానవీయంగా, క్రూరంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒసామా బిన్ లాడెన్ లాంటి తీవ్రవాదుల కోసం ఎలా ఆపరేషన్ చేస్తారో.. అలా లగచర్లలో ఇంటింటి తలుపులు పగులగొడుతూ.. కొందరు ప్రయివేటు వ్యక్తులు బూతులు మాట్లాడుతూ దాడులకు పాల్పడ్డారు. పిల్లలను భయభ్రాంతులకు గురి చేశారు. రేవంత్ రెడ్డి ఒకటి గుర్తు పెట్టుకోవాలి.. ఈ భూమ్మీద ఎవరూ కూడా శ్వాతం కాదు.. నీ పదవి ఐదేండ్లు మాత్రమే. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే రేపోఎల్లుండో తీసేస్తే దిక్కు లేదు నీకు. ఒకటే గుర్తు చేస్తున్నా.. నీవు రాజు, చక్రవర్తివి కాదు. ఒకటి మాత్రం పక్కా ఎస్సీ, ఎస్టీ, బీసీ సన్నకారు రైతుల భూములు గుంజుకుంటా.. మా అల్లుడికి ఫార్మా కంపెనీ పెట్టిస్తా అంటే తెలంగాణ సమాజం తిరగబడితది.. ఇప్పుడు కొడంగల్ మర్లబడ్డది.. రేపు తెలంగాణ మర్లబడతది అని కేటీఆర్ హెచ్చరించారు. మేం అధికారంలోకి వచ్చాక నిన్ను ఏం చేయాలో మాకు తెలుసు. ఇవాళ జైల్లో పెట్టిన 21 మంది కుటుంబాల ఉసురు నీకు తప్పకుండా తగలుతది. బాధిత రైతులకు, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటది. బెయిల్ కోసం న్యాయ పోరాటం చేస్తాం. రాఘవేంద్ర యాదవ్ అనే ప్రభుత్వ ఉద్యోగిని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. రేవంత్ మెడలు వంచి అతనికి ఉద్యోగం ఇప్పిస్తాం.. అవసరమైతే సుప్రీంకోర్టు దాకా వెళ్తాం. కేటీఆర్ తెలిపారు.

# లగచర్ల ఘటన బీఆర్ఎస్ కుట్రే

● మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: లగచర్ల ఘటన బీఆర్ఎస్ పార్టీ కుట్రేనని , మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని అన్నారు.ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి తమకు అప్పగించారని విమర్శించారు. అయినా తాము నిధులు సమకూర్చుకుంటున్నామని చెప్పారు. హరీష్ రావు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "సన్నాలు పండించిన ప్రతీ రైతుకు బోనస్ ఇస్తాం. రైతులు ఎవరు చింతించవద్దు..అందరికీ బోనస్ ఇస్తాం. ధాన్యం సేకరించిన వారం రోజుల్లోపే రూ.500 బోనస్ ఇస్తాం.సూచనలు చేయండి కానీ దుష్ప్రచారం చేయకండి. ప్రభుత్వ అధికారులను తరిమి కొడతామని అగ్ర నేతలు చెప్పారు. అధికారులపై దాడి చేస్తే ఖండిచకుండా ఆహ్వానిస్తారా. కలెక్టర్ గ్రూప్ వన్ అధికారిని చంపే ప్రయత్నం జరిగిందా లేదా. ప్రజాస్వామికంగా మేము ముందుకు వెళుతున్నాం. భయభ్రాంతులకు గురి చేస్తాం, యంత్రాంగాన్ని భయపెడతాం అంటే కరెక్టేనా. ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోంది. బీఆర్ఎస్ , బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి" అని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విమర్శించారు.

DBS

## వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం. పూర్తి రుణ మొత్తాన్ని 22.11.2024న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు 22.11.2024న ఉదయం 11.00 గంటలకు లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 50337665 | బైసాని విజయ లక్ష్మి | నంద్యాల | 279.40 | 234.00 |
| 50337757 | గోవర్ధన్ రెడ్డి వడ్డు | నంద్యాల | 105.40 | 92.00 |
| 50337740 | గోవర్ధన్ రెడ్డి వడ్డు | నంద్యాల | 219.70 | 194.00 |
| 50337719 | నయాబ్ సబిహా పర్వీన్ | నంద్యాల | 369.30 | 319.00 |
| 50337702 | నయాబ్ సబిహా పర్వీన్ | నంద్యాల | 117.00 | 102.00 |
| 50337726 | షేక్ హుస్సేన్ | నంద్యాల | 190.50 | 134.00 |

తేది : 12.11.2024
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

Altum Credo Home Finance

**ALTUM CREDO HOME FINANCE PVT. LTD.**
నమోదిత కార్యాలయం: ఆఫీస్ నెం. 302, 3వ అంతస్తు, యంపిజె ఛాంబర్స్ వాక్‌దేవాడి, శివాజీనగర్, పూనె-411005, మహారాష్ట్ర

## (స్థిరాస్తి కొరకు) స్వాధీనతా ప్రకటన అనుబంధం - IV

దిగువ సంతకం చేసినవారు Altum Credo Home Finance Pvt Ltd, (ACHFL) యొక్క అధీకృత అధికారి, ఆర్థిక ఆస్తుల యొక్క సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 ("SARFAESI చట్టం, 2002") అమలులో మరియు సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించడం 13(12) భద్రతా ఆసక్తి యొక్క రూల్ 3తో చదవబడిన (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్"). కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి (సమిష్టిగా "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) క్రింద పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసు. రుణగ్రహీతలు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసిన వ్యక్తి సబ్-సెక్షన్(4) కింద అతనికి అందించబడిన అధికారాల యొక్క అతి పెద్ద పరిమాణంలో క్రింద వివరించిన ఆస్తిని సింబాలిక్ / భౌతికంగా స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో పాటు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 చదవబడింది. చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో, సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయం అందుతుంది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు దాని వడ్డీతో పాటు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి ACHFL ఛార్జీకి లోబడి ఉంటాయి.

| రుణగ్రహీత / సహ రుణగ్రహీత పేరు | డిమాండ్ నోటీసు మరియు మొత్తం (రూ॥లలో) | స్వాధీనతా తేది |
|---|---|---|
| 1. సత్యవేదన్ పల్లికొండ (దరఖాస్తుదారు)<br>2. శ్రీమతి ఝాన్సీ గలా (సహ-దరఖాస్తుదారు)<br>LAN: S146204000013 | 17-08-2024<br>Rs. 11,88,419/- (రూ. పదకొండు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల పంతొనిమిది రూపాయలు మాత్రమే NPA Date: 31-07-2024 | 13-11-2024 |

సురక్షిత ఆస్తి యొక్క వివరణ: సర్వే R.S.No 284/1, డోర్ నంబర్: 1-276, అసెస్‌మెంట్ నంబర్ 276, 404.67 చ.మీ.కి సమానమైన 484 చ.గజాల విస్తీర్ణం కలిగిన స్థిరాస్తి మొత్తం ముక్క మరియు పార్సిల్, అన్ని సులభతర హక్కులతో RCC ధాబా & ACC టైల్డ్ షీట్, బాపట్ల జిల్లా, భట్టిప్రోలు సబ్-జిల్లా, కొల్లూరు మండలం, తిప్పలకట్ల గ్రామపంచాయతీ, పోతార్లంక గ్రామం. సరిహద్దులు: తూర్పు - పల్లెకొండ ప్రకాశం సైట్ పడమర - R & B రోడ్ ఉత్తరం - పల్లెకొండ ప్రకాష్ సైట్ దక్షిణం- పల్లెకొండ భూషణం సైట్.

**రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన ప్రకటన**
రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పబ్లిక్ వేలం/టెండర్ల ద్వారా ఇకపై ఎప్పుడైనా ఆస్తిని విక్రయించవచ్చని దీని ద్వారా హెచ్చరిస్తున్నారు మరియు భద్రత (ఆసక్తి) అమలు నియమాలు, 2002లోని రూల్ 6, 8 & 9 కింద ఇది నోటీసుగా కూడా పరిగణించబడుతుంది.

సం/-
స్థలం: విజయవాడ
అధీకృత అధికారి
తేది: 16.11.2024
ALTUM CREDO HOME FINANCE PVT. LTD. (ACHFL)

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 26.11.2024 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ADONI:** 151600412, 151600445, 151600487, 151600490, 151600497, 151600504, 151600513, 151600520, 151600540, 151600542, 151600564, 151600565. **ALAGADDA:** 144900311, 144900399, 144900486, 144900496, 144900549, 144900557, 144900616, 144900618, 144900651, 144900652, 144900660, 144900723, 144900744, 144900755, 144900838, 144900841, 144900857, 144900869, 144900896, 144900923, 144900929, 144900933, 144900951, 144900956, 144900957, 144900987, 144900996, 144901001, 144901012, 144901014, F29595. **ALUR:** 147300270, 147300324, 147300428, 147300685, 147300814, 147300816, 147300818, 147300823, 147300825, 147300826, 147300841, 147300853, 147300857, 147300860, 147300877, 147300889, 147300893, 147300896, 147300922, 147300925, 147300945. **BETHAMCHERLA:** 219100332, 219100402, 219100435, 219100440, 219100467, 219100557, 219100586, 219100594, 219100789, 219100803, 219100847, 219100857, 219100863, 219100865, 219100866, 219100867, 219100871, 219100873, 219100878, 219100888, 219100909, 219100913, 219100916, 219100924, 219100928, 219100942, 219100944, 219100950, 219100953, 219100957, 219100978, 219101004. **DHONE:** 188500043, 188500051, 188500053, 1885000813, 1885000834, 1885000961, 1885000992, 1885001036, 1885001107, 1885001111, 1885001118, 1885001175, 1885001222, 1885001237, 1885001240, 1885001241, 1885001246, 1885001252, 1885001267, 1885001269, 1885001274, 1885001290, 1885001299, 1885001302, 1885001321, 1885001328, 1885001331, 1885001345. **GUDUR-RAJA STREET:** 202100357, 202100359, 202100368, 202100385, 202100395, 202100401. **KODUMURU:** 260700195, 260700218, 260700326, 260700434, 260700503, 260700579. **KOILKUNTLA:** 335600253, 335600277, 335600337, 335600382, 335600484, 335600493, 335600620, 335600621, 335600654, 335600702, 335600731, 335600755, 335600761, 335600762, 335600785, 335600822, 335600826, 335600832, 335600839, 335600853, 335600854, 335600864, F24094, F24118. **KURNOOL-C CAMP:** 323900244, 323900424, 323900501, 323900517, 323900561, 323900569, 323900578, 323900584, 323900590, 323900595, 323900597, 323900600, 323900621, 323900628. **KURNOOL-KRISHNA NAGAR:** 320300145, 320300150, 320300215, 320300216, 320300283, 320300369, 320300389, 320300396, 320300415, 320300417, 320300418, 320300429, 320300434, 320300439, 320300452. **KURNOOL-OLD CITY:** 252100161, 252100298, 252100324, 252100403, 252100407, 252100408, F11041, F11058, F11059, F12179. **N R PET - KURNOOL:** 201700191, 201700246, 201700306, 201700438, 201700473, 201700484, 201700495, 201700535, 201700541, 201700544, 201700558, 201700559, 201700567, 201700573, 201700575, 201700587, 201700595, 201700602, 201700630, 201700633, 201700636. **NANDIKOTKUR:** 146300063, 146300253, 146300262, 146300280, 146300395, 146300399, 146300416, 146300422, 146300429, 146300432, 146300443, 146300452, 146300453, 146300458, 146300460, 146300464, F12727. **NANDYAL-NK ROAD:** 1887000055, 1887000098, 1887000167, 1887000182, 1887000187, 1887000201, 1887000237, 1887000238, 1887000247, 1887000248, 1887000257, 1887000293, 1887000302, 1887000309, 1887000314, 1887000318, 1887000319, 1887000325, 1887000332, 1887000333, 1887000336, 1887000339, 1887000345, 1887000350, 1887000356, 1887000358, 1887000359, 1887000360, 1887000364, 1887000373, 1887000380, 1887000382, 1887000397, 1887000398, 1887000407, 1887000408, 1887000410, 1887000420, 1887000423, 1887000438, 188700425, 188700445, 188700643, 188700701, 188700730, 188700750, 188700779, 188700800, 188700858, 188700891, 188700892, 188700903, 188700905, 188700909, 188700921, 188700929. **NANDYAL-NUNEPALLI:** 335500397, 335500624, 335500749, 335500775, 335500850, 335500854, 335500986, 335501092, 335501106, 335501121, 335501130, 335501149, 335501154, 335501157, 335501161, 335501170, 335501179, 335501183, 335501187, 335501201, 335501213, 335501226, 335501241, 335501244, 335501256, 335501259, 335501274. **PATTIKONDA:** 153100821, 153100947, 153100963, 153100968, 153100971, 153100975, 153100996, 153101001, 153101019, 153101020, 153101023, 153101025, 153101028, 153101029, 153101049, 153101052, 153101059, 153101083. **RS ROAD-NANDYAL:** 189700306, 189700307, 189700364, 189700738, 189700776, 189700833, 189700871, 189700874, 189700892, 189700896, 189700907, 189700911, 189700912, 189700925, F20118, F21050. **VELDURTHY-KURNOOL:** 3214000335, 3214000378, 3214000380, 3214000392, 3214000398, 3214000417, 3214000452, 3214000468, 3214000579, 3214000625, 3214000635, 3214000641, 3214000642, 3214000644, 3214000646, 3214000647, 3214000649, 3214000654, 3214000656, 3214000659, 3214000663, 3214000668, 3214000669, 3214000670, 3214000672, 3214000692, 3214000702, 3214000706, 3214000712, 3214000728, 3214000730, 3214000732, 3214000750.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 06.12.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, SVSR Complex, Door No:87-1134, First Floor, Rajeshwari Nagar, Nandyal Road, Kurnool, Beside Reliance Petrol Bunk, Town, Andhra Pradesh - 518002. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. **ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

ప్రపంచ దేశాల్లో మధుమేహం లేదా డయాబెటిస్ అత్యధికంగా విస్తరించి ఉన్న దేశంగా భారత్ మరో చరిత్రను సృష్టించడంతో పాటు "ప్రపంచ మధుమేహ రాజధాని భారత్" అనే ప్రతికూల ఖ్యాతిని మూటగట్టుకుంటున్నది. "ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్" వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 40 ఏండ్లు దాటిన ప్రతి 8 మంది వయోజనుల్లో ఒక్కరు మధుమేహంతో బాధపడుతున్నారని తేలింది. డయాబెటిస్ రుగ్మత "ఓ నిశ్శబ్ద విధ్వంసం"గా రూపాంతరం చెందుతున్నది. భారత్‌లో అత్యధికంగా 100 మిలియన్లకు పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2015 వివరాల ప్రకారం 60 శాతం మంది పిల్లల్లో షుగర్ లెవల్స్ సాధారణం కన్న అతిగా ఉన్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా మధుమేహ రుగ్మత వల్ల మానవాళిపై అత్యంత సామాజిక ఆర్థిక భారం పడుతున్నది. భారత్‌లోని గోవా(26.4%), పుదుచ్చేరి(26.3%), కేరళ (25.5%) రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో అత్యధికంగా మధుమేహం ఉన్నట్లు తేలగా, యూపీలో అత్యల్పంగా 4.8 శాతం మాత్రమే ఉన్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అందువల్లనే గోవా/కేరళ రాష్ట్రాలను "భారత మధుమేహ రాజధానులు"గా పిలుస్తున్నాం. కేవలం ఢిల్లీ మహానగరంలోనే 29.8 లక్షల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారని విశ్లేషించబడింది. దేశ మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో దాదాపు మూడవ వంతు పట్టణాల్లోనే ఉన్నారని, గ్రామీణుల్లో డయాబెటిస్ తక్కువగా ఉన్నట్లు గమనించారు. మధుమేహ వ్యాధి వ్యాప్తి పెరగడం, ప్రమాదకరంగా మారడంతో దాని పట్ల ప్రజల్లో అవసర అవగాహనను కల్పించడానికి

## మధుమేహం ఓ "సైలెంట్ కిల్లర్"

"ప్రపంచ మధుమేహ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ మధుమేహ దినం–2024 థీమ్‌గా వరోధాలను దాటుదాం, అంతరాలను పూడ్చుదాం(బ్రేక్ బారియర్, బ్రిడ్జ్ గ్యాప్" అనే అంశాన్ని తీసుకున్నారు. కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న "ఫ్రెడ్రిక్ బాంటింగ్" గౌరవార్థం వారి జన్మదినం సందర్భంగా ప్రపంచ డయాబెటిస్ దినం పాటిస్తున్నాం. మధుమేహ వ్యాధికి గల కారణాలు, వ్యాధి లక్షణాలు, నియంత్రణ మార్గాలు, చికిత్స విధానాల పట్ల అవగాహన కలిగిస్తూ "మధుమేహ నిశ్శబ్ద విధ్వంసాన్ని" ఆపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

భారత్‌లో మధుమేహం కోరలు చాచడానికి ప్రధాన కారణాలుగా ఆర్థిక/పోషకాహార మార్పులు, స్థూలకాయం, అధిక కాలరీలు/కొవ్వులు/షుగర్స్ కలిగిన ఆహారాలను లొట్టలేసుంటూ తినడం, ఇన్సులిన్ నిరోధకత, శారీరక శ్రమ లోపించడం, సంపన్న జీవనశైలిని కౌగిలించుకోవడం, అధిక పని భారం, మానసిక ఒత్తిడి పెరగడం, ఫాస్ట్/జంక్ ఫుడ్ తినడం, పొగ/ఆల్కహాల్ తాగడం లాంటి పలు అంశాలు దోహదపడుతున్నాయి. మధుమేహ భూతాన్ని తరమడానికి జీవనశైలిలో సానుకూల మార్పులు చేసుకోవడం ప్రధానమైనది. శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ కనీసం 30 నిమిషాలు చేయడం, పొగ/ఆల్కహాల్ తాగడాన్ని మానుకోవడం, గంటల తరబడి కూర్చొని నిశ్చల స్థితిలో పని చేయడాన్ని తప్పించడం, వైద్యుల సలహాలను తరుచుగా తీసుకోవడం, షుగర్ పరీక్షలను చేయించుకోవడం లాంటి మార్పులు చేసుకోవాలి. మధుమేహం మూడు రకాలుగా కనిపిస్తుంది. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్, గెస్టేషనల్ (గర్భిణి స్త్రీల్లో) డయాబెటిస్ అనే మూడు రకాల మధుమేహ వ్యాధిగ్రస్తులు కనిపిస్తారు. టైప్ 1 మధుమేహం చిన్నతనంలోనే రావచ్చు. దీనిని నిరోధించలేము. నియంత్రించగల టైప్ 2 డయాబెటిస్ వ్యాధి 40 ఏండ్లు దాటిన వారిలో అధికంగా కనిపిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 90 శాతం మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడ్డారని తెలుస్తున్నది. శరీరానికి అవసరమైన ఇన్సులిన్ విడుదల కాకపోవడం లేదా అవసరానికి మించి షుగర్స్ తినడం వల్ల మధుమేహం ప్రారంభమవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె జబ్బులు, స్ట్రోక్, కాళ్లు చేతి భాగాల తొలగింపు, బిపీ, పుండ్లు మానకపోవడం, దాహంగా ఉండడం, తరుచుగా మూత్రం రావడం, బరువు తగ్గడం, బల హీనంగా ఉండడం, అలసట, మానసిక ఉద్రిక్తతలు, కంటి చూపు మందగించడం, నాడీమండలం ప్రభావితం కావడం, మూత్ర పిండాలు చేడుపోవడం, కంటి చూపుపై ప్రభావం పడడం, వినికిడి సమస్యలు ఉత్పన్నం కావడం, కాళ్ల ఇబ్బంది, అల్జీమర్స్ వ్యాధి రావడం, చర్మ/చిగుర్లలో ఇన్‌ఫెక్షన్స్ లాంటి తీవ్రమైన జబ్బులు లేదా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

ఒకసారి డయాబెటిస్ నిర్ధారణ అయితే జీవితకాలం దానిని పెరగకుండా అదుపులో ఉండే విధంగా నియంత్రించుకోవడమే ఏకైక మార్గంగా తెలుస్తున్నది. ఇలాంటి జీవనశైలి రుగ్మతలు దరికి చేరకుండా చూసుకోవడమే ఉత్తమం. చాప కింద నీరులా "సైలెంట్ కిల్లర్" రూపంలో ప్రపంచ మానవాళిని కుదిపేసేందుకు సిద్ధంగా ఉన్న మధుమేహాన్ని దగ్గరకు రాకుండా చూసుకోవడానికి సిద్ధంగా ఉందాం, డయాబెటిస్‌ను కట్టడి చేద్దాం.

# సభకు వెళ్లని వారికి పదవులెందుకు?!

- సభా సంప్రదాయాలను, అసెంబ్లీ ఔన్నత్యాన్ని పెంచే దృఢ సంకల్పం
- ఆసక్తి ఉన్న సభ్యులకు బడ్జెట్ అంశాలపై అవగాహన సదస్సులు
- చట్టసభలలో జరిగే చర్చలలో పాల్గొంటేనే ప్రజలకు మేలు
- సభలో వాయిదాలు, వాకౌట్లు వంటివి జరగడం సహజమే
- కాలం చెల్లిన విధానాలు అనుసరిస్తున్న కొన్ని పార్టీలు



సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఏపి శాసనమండలి

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయ ల అయ్యన్నపాత్రుడు సుదీర్ఘ రాజకీ య అనుభవం కలిగిన రాజకీయ నాయకుడు. ఇప్పుడు అసెంబ్లీకి ఎన్నిక కావడం ఆయనకు 6వ పర్యాయం. 1996లో ఓ దఫా లోక్స భకు కూడా ఎన్నికయ్యారు. రాజకీయంగా విశేష అనుభవం గడించిన చింతకాయల అయ్యన్న పాత్రుడుకు అసెంబ్లీ వ్యవహారాల (బిజినెస్)ను ఎలా నిర్వహించాలో బాగా తెలుసు. సభా సంప్రదాయాలను, అసెంబ్లీ ఔన్నత్యాన్ని తిరిగి ఇనుమడింపజేయాలన్న దృఢ సంకల్పం స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాటల్లో వ్యక్తమవుతోంది. అందుకు తగిన అవకాశం ఆయనకు ఇదే. సభా నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంది కనుక స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు సభానాయకుడైన ముఖ్యమంత్రి నుంచి తగిన సహకారం లభిస్తుంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి రోజు సభకు సెలవు ప్రకటించి, ఆరోజున కొత్తగా ఎన్నికయిన శాసన సభ్యులకు, ఆసక్తి ఉన్న మిగతా సభ్యులకు బడ్జెట్ అంశాలపై అవగాహన సదస్సులను నిర్వహించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టసభలకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. కోట్లాదిమంది ప్రజలు నేరుగా చట్టసభలకు వెళ్లలేరు కనుక వారు తమ ప్రతినిధులను ఎన్నుకొని చట్టసభలకు పంపిస్తారు. చట్టసభలలో జరిగే చర్చలలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు మేలు చేసేవిగా ప్రభావితం చేయడం ఎన్నికయిన ప్రజాప్రతినిధుల రాజ్యాంగ బాధ్యత. ఫలితంగానే ప్రజాస్వామ్య దేశాలలో చట్టసభలకు, అక్కడ జరిగే చర్చలకు ఎనలేని ప్రాధాన్యం ఏర్పడింది. ప్రజాస్వామ్య సౌధాలుగా చట్టసభలను పేర్కొనడానికి గల కారణం కూడా అదే. చట్టసభల అస్థిత్వాన్ని, ఔన్నత్యాన్ని వాటికి ప్రాతినిధ్యం వహించే సభ్యులు, సభా నాయకుడు, ప్రతిపక్షనేత, స్పీకర్.. ఇలా అందరూ ఉమ్మడిగా పెంపొందించడానికి కృషి చేయాలి. 'చర్చల ద్వారా ప్రభుత్వ పాలన సాగించడమే ప్రజాస్వామ్యం' అని అన్నారు ప్రఖ్యాత రాజనీతి శాస్త్రజ్ఞుడు స్టూవర్ట్ మిల్. వాడిగావేడిగా చర్చలు జరిగినపుడు సభలో వాయిదాలు, వాకౌట్లు వంటివి జరగడం సహజమే. ప్రతిపక్ష సభ్యులు కొన్ని సందర్భాలలో డిసెంట్ (నిరసన) తెలపడం కూడా ప్రజాస్వామ్యంలో ఓ భాగమే. నిరసనను అధికారికంగా తెలియజేయడం కూడా శాసనసభ కార్యకలాపాల ప్రక్రియలో ఓ భాగం. కానీ, ఆ నిరసన హుందాగా ఉండాలి, తగిన కారణాల వల్ల నిరసన తెలియజేశారనే వాస్తవం ప్రజలు గ్రహించాలి. అది ప్రజలలో ఆలోచన రేకెత్తించేదిగా ఉండాలి.

దురదృష్టవశాత్తూ, దేశంలో కొన్ని రాజకీయ పార్టీల 'ఎకోసిస్టమ్' పూర్తిగా మారిపోయింది. కొన్ని రాజకీయ పార్టీలకు వార్ రూమ్లు, సోషల్ మీడియా వింగ్లు, రాజకీయ వ్యూహకర్తలు పని చేయడం కీలకంగా మారింది. గతంలో మాదిరిగా సిద్ధాంత భావజాలం, ప్రజాస్వామ్య పంథా, సానుకూల వైఖరి మొదలైన విధానాలు కొన్ని పార్టీలకు కాలం చెల్లినవిగా మారిపోయాయి. కులాలు, మతాలు, ప్రాంతీయ సెంటిమెంట్లను వాడుకోవడం, ప్రత్యర్థి రాజకీయ నాయకుల వ్యక్తిత్వహననానికి సోషల్ మీడియా హ్యాండిల్స్ను దుర్వినియోగం చేయడం ఎక్కువైంది. ఒకవిధంగా చెప్పాలంటే.. కొన్ని రాజకీయ పార్టీలకు ఇదే పూర్తిస్థాయి రాజకీయ కార్యకలాపాలుగా మారిపోయాయి. ఆ పార్టీలకు ఈ హంగులన్నీ ఎందుకంటే.. ఏదో ఒకవిధంగా అధికారంలోకి రావడానికే. ఒకప్పుడు పాజిటివ్ ఓట్ ద్వారా అధికారంలో ఉన్న వారు తిరిగి అధికారంలోకి రావాలనుకొనేవారు. కానీ, ఇప్పుడు ప్రత్యర్థి పార్టీలను దెబ్బ తీసి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. అందుకోసం సోషల్ మీడియాను పూర్తిగా దుర్వినియోగ పరుస్తున్నారు.

అధికారంలోకి వచ్చాక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు చట్టసభల్ని రాజకీయ వేదికలుగా మార్చేస్తున్నారు. సభలో ఒకర్నొకరు విమర్శించుకునే స్థాయి దాటిపోయి బూతులు తిట్టుకునే దశకు చట్టసభల్ని దిగజార్చారు. ఘోరం ఏమిటంటే.. నిష్పక్షపాతంగా ఉండాల్సిన స్పీకర్ సైతం అధికార పార్టీకి కీలుబొమ్మగా మారి.. ప్రతిపక్షం గొంతు నొక్కడంబీ ప్రతిపక్ష నాయకుణ్ణి, ఇతర సభ్యులను అధికార పార్టీ నేతలు వ్యక్తిగతంగా దూషిస్తుంటే, ఏమాత్రం జోక్యం చేసుకోకపోగా, చిద్విలాసంగా నవ్వులు చిందించడం మొదలైన జుగుప్సాకర దృశ్యాలు, వికృత రాజకీయ క్రీడలు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 2019–2024 మధ్య యధేచ్ఛగా సాగిపోయాయి. ఆనాడు శాసనసభ ఔన్నత్యాన్ని పాతాళానికి తొక్కేశారు. సభా సంప్రదాయాలను కాలరాశారు. రాజకీయ విలువలకు పాతర వేశారు. స్పీకర్ చిద్విలాసంగా చూస్తుండగా, సభానాయకుడు ముసిముసిగా నవ్వుతుండగా నాటి ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబ నాయుణ్ణి కొందరు మంత్రులు, అధికార పార్టీ శాసనసభ్యులు అత్యంత దారుణంగా అవమానించారు. నాటి కౌరవ సభలో ద్రౌపదిని కౌరవ మూకలు పరాభవించినట్లుగానే! అందుకే నాడు చంద్రబాబు నాయుడు.. తనకు జరిగిన అవమానాన్ని దిగమింగుకుంటూ "ఈ కౌరవ సభలో ఉండలేను.. మళ్లీ గౌరవసభ అయిన తర్వాతనే, తిరిగి నేను ముఖ్యమంత్రి అయిన తర్వాతనే ఈ సభలో కాలు పెడతాను" అని చెప్పి నిష్క్రమించారు.

అయితే, వైఎస్ జగన్మోహన్ రెడ్డి నమ్ముకున్న సోషల్ మీడియా దుష్ప్రచారం, ప్రతిపక్ష నేతలపై బనాయించిన అక్రమ కేసుల వల్ల ప్రతికూల ఫలితాలే లభించడం ప్రజాస్వామ్యవాదులెవ్వర్నీ ఆశ్చర్యపర్చలేదు. ప్రజాతీర్పుతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఓ సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల లో అనేక అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా, ఐదేళ్లపాటు రాష్ట్రంలో రాజ్యమేలిన బూతు సంస్కృతికి చరమగీతం పాడాలని, చట్టసభల ఔన్నత్యం పెరగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. కానీ, ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సహకరించడానికి ఏమాత్రం సిద్ధంగా లేకపోవడం ఆశ్చర్యం. ఓటమి తర్వాత కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డిలో కించిత్తు మార్పు రాలేదు. ప్రజలు తనను ఎందుకు ఓడించారో జగన్ ఆత్మవిమర్శ చేసుకున్నట్లు కనపడదు. తన పాలనలో తప్పులు జరిగాయని, ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఒప్పుకొనే ఔదార్యం జగన్ లో ఏ కోశానా లేదు.

పైగా, శాసనసభలో తనకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జగన్ దురహంకారానికి పరాకాష్ఠ. శాసనసభలో తనకు మైకు ఇవ్వరని తననుతనే ఊహించుకొని అందువల్ల తాను శాసనసభకు వెళ్లడం లేదని చెప్పుకోవడం జగన్కే చెల్లింది. పులివెందుల ప్రజలు ఆయనను గెలిపించి శాసనసభకు పంపారు.



అంటే, 5 ఏళ్లపాటు జగన్ పులివెందుల నియోజకవర్గ ప్రజలకు శాసనసభలో ప్రతినిధి. జగన్ శాసనసభకు వెళ్లకపోవడం అంటే తనకున్న రాజ్యాంగ బాధ్యతను విస్మరించడమేకాక, తనను ఎన్నుకొన్న పులివెందుల ప్రజలకు అన్యాయం చేసినట్లే అవుతుంది. సభకు వెళ్లనప్పుడు పదవిని అంటిపెట్టుకోవాల్సిన అగత్యం ఏముంది?

కొన్ని ప్రజాస్వామ్య దేశాల్లో సభకు హాజరుకాని ప్రజాప్రతినిధులను దండించే విశిష్టాధికారాలు ఉభయ సభలకు ఉన్నాయి. అమెరికాలోనైతే చట్ట సభ్యులకంటే చట్టసభ ఉన్నతమని అక్కడి రాజ్యాంగం స్పష్టం చేస్తుంది. గైర్హాజరైన సెనేటర్లను అరెస్ట్ చేసి సభలో ప్రవేశపెట్టడానికి అవసరమైన అధికారాన్ని 'హౌస్' అధికారులకు అప్పగించిన సంఘటనలు గతంలో జరిగాయి. అయితే, బాధ్యత గలిగిన ప్రజాప్రతినిధులు సభాసమావేశాలకు హాజరు కారని మన దేశ రాజ్యాంగ కర్తలు ముందుగా ఊహించలేకపోయారు. చట్టసభలకు హాజరు కాకపోయినా తమకొచ్చే నష్టమేదీ లేదనే భరోసాతో అనేక మంది ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పిఆర్ఎస్ అనే సంస్థ వెల్లడించిన వివరాలను చూస్తే.. దేశంలో అనేక రాష్ట్రాల అసెంబ్లీల పనిదినాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. మెజారిటీ రాష్ట్రాల శాసనసభలు ఏడాదికి సగటున 19 పని దినాలు మాత్రమే పని చేస్తున్నాయి. పని గంటల విషయానికొస్తే.. నానాటికీ తీసికట్టుగా ఉంది. అనేక కీలక బిల్లులు ఎటువంటి చర్చ లేకుండానే చట్టాలుగా మారిపోతున్నాయి. పద్దులన్నీ చర్చకు నోచుకోకుండానే, వివిధ పార్టీల అభిప్రాయాలు నమోదు కాకుండానే గిలెటెన్ అవుతున్నాయి. దీనివల్ల చర్చల్లో పాల్గొనాలని ఆరాటపడే ఉత్సాహవంతులైన సభ్యులు నిరాశకు గురవుతున్నారు. శాసనసభా సమావేశాలు మొక్కుబడిగా సాగడంతో సభ్యులు సభలో కాకుండా క్యాంటీన్లలో, లాబీల్లో కాలక్షేపం చేయడం ఎక్కువైంది.

దేశంలోని వివిధ రాష్ట్రాల శాసనసభల పనితీరు ఏవిధంగా ఉన్నప్పటికీ.. ఆంధ్రప్రదేశ్లో మాత్రం శాసనసభ, శాసనమండలిల పనితీరు మెరుగుపడాలి, మరింత క్రియాశీలంగా మారాలి. రాజ్యాంగం ప్రకారం, సంప్రదాయాల ప్రకారం ఉభయ సభలు సజావుగా జరగాలి. అవసరమైతే 'నో వర్క్.. నో పే' అనే విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలి. కారణాలు లేకుండా సభాకార్యకలాపాలకు దూరంగా ఉంటున్న సభ్యులకు అందించే రాయితీలను ఉపసంహరించాలి. ఇటువంటి చర్యలు తీసుకోవడానికి ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుకు తగిన సమర్థత, నిబద్ధత ఉన్నాయి. కొన్ని రోజుల వ్యవధిలోనే తన వ్యవహార శైలిని ఆయన చెప్పకనే చెబుతున్నారు. శాసనసభ ఔన్నత్యాన్ని పెంచాలన్న సదుద్దేశం ఆయన మాటల్లో వ్యక్తమవుతోంది. అయితే, ముందుగా చట్టసభల అస్థిత్వాన్ని సవాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పలుచన చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముకుతాడు వేయాల్సిన గురుతర బాధ్యత స్పీకర్పైన, సభానాయకుడిపైన ఉంది. అప్పుడే ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పూర్వవైభవం లభిస్తుంది.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలేవి ?

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988

- ఎన్నిసార్లు చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాలు చెప్పినా ఫలితం లేదు
- ఉచిత.,నిర్బంధ విద్యను అమలు చేయాలని ఉన్నా ఆచరణ శూన్యం
- కార్మికులుగా మారుతున్న బాలలు
- కూలీలుగా తమ జీవితాలను గడుపుతున్న వారెందరో
- లంచగొండి అధికారులు బాల కార్మిక వ్యవస్థని ప్రోత్సహిస్తున్నారు

బండి కెళ్ళే వయస్సులో బతుకు బండి లాగుతూ బాల కార్మికులుగా మారుతున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ మన దేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూల కావడం లేదు. సుప్రీంకోర్ట్., హైకోర్టు ఎన్నిసార్లు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చిన అమలు చేయడం లేదు. బారత రాజ్యాంగం ప్రకారం 14 సంవత్సరాల వరకు ఉచిత., నిర్భంధ విద్యను అమలు చేయాలని ఉన్నా అమలు కావడం లేదు.

కొన్ని లక్షల మంది బాల., బాలికలు ఇండ్లలో పాచి పని చేయడం., కారా నాలలో కార్మికులుగా మారుతున్నారు. వ్యవసాయం కూలీలుగా., కర్షకులుగా పని చేస్తున్నారు. స్కూటర్ మెకానిక్., మోటర్ మెకానిక్ లుగా., పాన్ షాపులలో., చిల్లర దుకాణాలలో., మద్యం ( వైన్స్ ) దుకాణా లలో కూలీలుగా జీవితాలను గడుపుతున్నారు.

అధికార., ప్రతిపక్ష నాయకులు పిల్లలను కరపత్రాలు పంపిణీ చేయడానికి వాడు కుంటున్నారు. ఎన్నికల సమయంలో ఓటర్ చీటీలు పంపిణీ చేయడం., బ్యానర్లు., ఫ్లెక్సీలు కట్టడం., కరపత్రాలు పంపిణీ చేయడం లాంటి పనులు బాల., బాలికల చేత చేపిస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేపించుకుంటున్నారు.

14 సంవత్సరాల వరకు బాల, బాలికలు పాఠశాలల్లో ఆడుతూ, పాడుతూ గడపాల్సిన బాల్యంలో బాల కార్మికులు మారి జీవితాలను దుర్భరంగా గడుపుతున్నారు. తనతోటి పిల్లలు పుస్తకాలను తీసుకొని బ్యాగులులను ఏసుకొని పాఠశాలలకు వెళ్తుంటే ఉన్నదో లేనిదో తిని., రాత్రి అన్నం తిని., టిఫిన్ కట్టుకొని పనులకు వెళ్తూ బాలకార్మికులుగా జీవితాలను గడుపుతున్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా అవి డబ్బులున్న వారికి చుట్టాలుగా మారుతున్నాయి. కొంత మంది అవినీతి., లంచగొండి అధికారులు బాల కార్మికులు పనిచేస్తున్న తనిఖీలు నిర్వహించి లేరనే నివేదిక లు ఇస్తున్నారు. బాల



కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు., స్థానిక నాయకులు., తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు సమాజం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలి.

భారత దేశ ప్రథమ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం జరుపుకుంటున్న విషయం అందరికి తెలిసిందే. బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తామని హామీలు ఇస్తున్నారు. తర్వాత షరా మామూలే.

ఈ సంవత్సరమైన ప్రతి ఒక్కరు కృషి చేసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కంకణం కట్టుకొవాలి. విద్యావంతులు నిరక్షరాస్యులను అక్షరాస్యతులుగా మార్చినప్పుడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూల జరుగుతుంది. బాల కార్మికులు పనిచేస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.

విద్యా శాఖ మంత్రిగా ఎవరిని నియమించకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా, వైద్యంకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం లోని దాదాపు 20 వేల మందికి పైగా పదోన్నతులు కల్పించడం,50 వేల మంది వరకు బదిలీలు చేశారు. 10 వేల మంది వరకు కొత్త ఉపాధ్యాయుల నియామకాలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఉపకులపతు నియామకాలు పూర్తి చేశారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ను నియమించారు. విద్యా కమీషన్ ను, సభ్యులను నియమించారు.

ఇంటిగ్రేటెడ్ రేసిడెన్షియల్ పాఠశాలలను 2025–26 సంవత్సరం నుండి ప్రారంభించనున్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ గురుకులాలు అంటూ విద్యార్థులను కులాల వారిగా,మతాల వారిగా విడదీసే రేసిడెన్షియల్ ( గురుకులాల ) పాఠశాలలు ఉండేవి. రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత కుల, మతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాలు ( రెసిడెన్షియల్ ) పాఠశాలలు ఏర్పాటు చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల నేతలు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యా కోసం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొంతమంది వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులు డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులకు తక్కువ వేతనాలు ఇస్తూ బాల కార్మికులను పెంచుతున్నారు. తనిఖీల కోసం వచ్చిన అధికారులకు లంచం ఇచ్చి కేసులు నమోదు కాకుండా చేస్తున్నారు.


అనేక స్వచ్ఛంద సంస్థలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం పోలీసుల సహకారంతో సహాయం తో నడుస్తున్నప్పటికీ ఇంకా అనేక మంది బాలకార్మికులు గా ఉండటం ఆందోళన కరమైన విషయం.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణలోని సంబంధిత అధికారులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నారు.

# విజ్ఞాన వితరణ కేంద్రాలు గ్రంధాలయాలు !

పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంధాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పఠనం. జ్ఞాన వితరణ మాధ్యమం గ్రంథం. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని, గ్రంధాలయాన్ని వ్యతిరేకించిన వాడు అపర అజ్ఞాని. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. గ్రంధాలయ దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది. గ్రంధాలయ ప్రాధాన్యాన్ని గుర్తించిన అయ్యంకి వెంకటరమణయ్య (1890–1979) ప్రేరణతో 1968 నుంచి ప్రతి ఏట 14–20 నవంబర్ తేదీల్లో దేశవ్యాప్తంగా "జాతీయ గ్రంధాలయ వారోత్సవాల"ను నిర్వహించుట ఆనవాయితీగా మారింది. స్వతంత్ర భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినం 14 నవంబర్‌న ప్రారంభమై 20 నవంబర్ వరకు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. భారత దేశవ్యాప్తంగా ప్రముఖ గ్రంధాలయాల జాబితాలో కలకత్తా జాతీయ లైబ్రరీ, ఢిల్లీ పబ్లిక్ లైబ్రరీ, సరస్వతీ మహల్, చెన్నై అన్నా సెంటిమరీ లైబ్రరీ, గోవా కృష్ణదాస్ షమా కేంద్రీయ లైబ్రరీ, అలహాబాదు పబ్లిక్ లైబ్రరీ, తిరువనంతపురం స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, హైదరాబాదు స్టేట్ సెంట్రల్ లైబ్రరీ లాంటివి చోటు దక్కించుకున్నాయి.

**లుక్ కల్చర్ వద్దు – బుక్ కల్చరే ముద్దు:** డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంధాలయాలు అనాధలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్తక పఠనం వైపు ఆకర్షించడానికి,



గ్రంధాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి గ్రంధాలయ వారోత్సవాలను వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ వారోత్సవాల్లో భాగంగా పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు బహిష్కరించడం లాంటి పలు కార్యక్రమాలను ఈ వారోత్సవాల్లో నిర్వహించవచ్చు.

**గ్రంధ పఠన ప్రయోజనాలు:** ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్స్, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్క పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు చురుకుదనం పెంచడానికి పుస్తక పఠనం తోడవ్వాలి. పుస్తక పఠనంతో విషయ పరిజ్ఞానం, పారిభాషిక పదకోశం, ఆత్మవిశ్వాసం, లోకజ్ఞానం, శాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య వికాసనం, జనరల్ నాలెడ్జ్, ఆకర్షనీయ వేతనం, సమాజంలో ఉన్నత స్థానం, కుటుంబ సంక్షేమం/అభివృద్ధి, పేరు ప్రఖ్యాతులు పెరుగుతాయి. నేటి ఆధునిక యువత గ్రంధాలయ దర్శనంచేస్తూ గ్రంధ పఠన ప్రపంచంలో మునిగి, జ్ఞాన సాగరం ఈది, ఎవరెస్టు శిఖరమంత ఎదిగి, రేపటి విజ్ఞాన వివేకవంతుల సమాజ స్థాపనకు బాటలు వేసి భవిష్యత్తుకు బాధ్యత కలిగిన విజ్ఞానవంతులను దేశానికి అందజేద్దాం, పుస్తకాన్ని నిత్య నేస్తంగా అక్కున చేర్చుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## పోసానికి బిగిస్తున్న ఉచ్చు

- ఏపీ వ్యాప్తంగా ఫిర్యాదులు
- పలు స్టేషన్లలో కేసుల నమోదు
- ఏ నిముషంలోనైనా అరెస్టు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో కేసుల పర్వం కొనసాగుతోంది. వైసీపీ నాయకులు, సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై వరుసగా కేసులు నమోదు అవుతున్నాయి. తాజాగా పాడేరు పోలీస్‌స్టేషన్‌లో పోసానిపై కేసు నమోదు అయ్యింది.

ఇప్పటికే పోసానిపై ఏపీ వ్యాప్తంగా పదుల సంఖ్యలో కేసులు నమోదు కావడంతో ఉచ్చు బిగుస్తోంది. పోసానిని అరెస్ట్ చేయాలంటూ పలు డిమాండ్లు వినిపిస్తున్నాయి.

గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రతిపక్ష పార్టీ అయి టీడీపీ, జనసేన నేతలపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు చేశారని.. అతడిని అరెస్ట్ చేయాలని కేసులు నమోదు అవుతున్నాయి.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై సోషల్ మీడియాలో పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనపై ఫిర్యాదు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కరోజే పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా 22 కేసులు నమోదు అయ్యాయి. టీడీపీ, జనసేన నేతలు పోసాని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. వీటిలో ఐదుచోట్ల పోలీసులు కేసులు నమోదు చేశారు. అనంతపురంలో పోసాని దిష్టి బొమ్మను తెలుగు యువత, ఎస్సీ సెల్ నాయకులు దహనం చేశారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను అసభ్యకరంగా దూషించారంటూ నమోదైన కేసులో విచారణకు హాజరు కావాలని పోసానికి రెండు, మూడు రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని విజయవాడ భవానీపురం పోలీసులు తెలిపారు. అలాగే శ్రీకాకుళం పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో పోసానిపై శ్రీకాకుళం పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ ఫిర్యాదు చేశారు.



## ప్రభుత్వ భూముల పరిరక్షణకు
# పటిష్ట చర్యలు



- ధాన్యం, పత్తి పంట కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దు
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బైంసా పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్, మార్కెటింగ్, వ్యవసాయ, పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పట్టిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిశీలించి, పరిష్కరించాలని అధికారులను సూచించారు. జిల్లాలోని అటవీ, ప్రభుత్వ భూముల సర్వేను చేపట్టి, హద్దులను గుర్తించి, సంరక్షించాలని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే నిర్వహించిన వివరాలను రికార్డు రూపంలో సమర్పించాలన్నారు. వరి ధాన్యం, పత్తి పంట కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు నష్టపోకుండా పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సేకరించిన వరి ధాన్యం, పత్తి పంట, రైతుల ఖాతాల్లో జమ చేసిన డబ్బులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటలను అమ్మిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

రైతులు పండించిన ప్రతి గింజను తప్పకుండా కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. సన్న వడ్లపై క్వింటానుకు 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్ముకోవాలని, రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు జిల్లాలో పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇండ్లు, పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇండ్లుకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి నిర్వహణ తీరును అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో నిర్వహించిన సర్వేకు సంబంధించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని జనాభా, కుటుంబాలు, ఎన్యుమరేషన్ బ్లాకులు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు సంబంధించి వివరాలు అధికారులు మంత్రికి వివరించారు. సర్వే లక్ష్యాలను ప్రజలకు అర్థమయ్యేటట్లు వివరించి సర్వేలో భాగస్వాములను చేయాలని సూచించారు. అనంతరం బైంసా పట్టణం సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి ఇండ్లను అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బైంసా పట్టణంలోని జిన్నింగ్ మిల్ ని సందర్శించి, పంటను అమ్ముకునేందుకు వచ్చిన రైతులు నష్టపోకుండా పంట నాణ్యత, తేమశాతానికి సంబంధించి వివరాలను తెలిపి అధిక లాభాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి శ్రీనివాస్, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, తహసిల్దార్ ప్రవీణ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక సంఘాలకు
# సోలార్ విద్యుత్ ప్లాంట్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్ సి హెచ్ జి లకు మేగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ స్పష్టం చేశారు. మంత్రి సీతక్క ఆదేశాలతో ఇంధన కార్యదర్శికి ప్రతిపాదనలు పంపిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శి లోకేష్ కుమార్. మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వేయి మేగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లను కేటాయించాలని విజ్నప్తి చేశారు. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు కేటాయిస్తే అనువైన భూములను గుర్తించి మహిళా సంఘాలకు లేదా సమాఖ్యలకు లీజుకు భూములను ఇప్పిస్తామని వెల్లడించారు. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లను కేటాయించడం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి దోహదం.ఒక్క మేగా వాట్ ప్లాంట్ కి రూ. మూడు కోట్ల వ్యయం, 10 శాతం మహిళా సంఘాలు కాంట్రిబ్యూట్ చేస్తే 90 శాతం బ్యాంకు ద్వారా లోన్లు మంజూరు. ఇంధన శాఖ అనుమతులిస్తే వారంలోపు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఇన్స్టాలేషన్ పూర్తి. ఒక్క మేగా వాట్ ఉత్పత్తిపై ఏడాదికి రూ.30 లక్షల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి స్కీంను ప్రారంభించిన ప్రజా ప్రభుత్వం. మంత్రి సీతక్క చొరవతో మహిళా సంఘాల కోసం 17 వ్యాపారాలు గుర్తింపు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కుట్టుపని, మహిళా శక్తి క్యాంటిన్లతో పాటు పలు రకాల వ్యాపారాల్లోకి మహిళా సంఘాలు. బ్యాంక్ లింకేజ్ ద్వారా వడ్డీలేని రుణాలు ఇస్తూ మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం. త్వరలో మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతుందని తెలిపారు.మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తుందని ఆమె తెలిపారు. అందులో భాగంగా మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు, ఇంధన శాఖ ఆమోదించడమే తరువాయి అని స్పష్టం చేశారు.

## మంగినపూడి బీచ్‌లో భక్తులకు సౌకర్యాలు



- డ్రోన్ కెమెరాల ద్వారా పరిసరాల పరిశీలన
- శాంతి భద్రతలు అదుపు తప్పకుండా చర్యలు
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణ
- రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: శుక్రవారం తెల్లవారుజామున కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ లో సముద్రునికి పూజలు, కర్పూర హారతి నిర్వహించి స్నానమాచరించారు. అనంతరం మంత్రివర్యులు దారి పొడవునా భక్తులను ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారు ఎక్కడి నుంచి వచ్చారు వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు నదులు, సముద్రాలలో పుణ్యస్నానాలు ఆచరించి దేవాలయాల్లో పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు .ప్రతి సంవత్సరం మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షలాదిమంది భక్తులు స్నానమాచరిస్తుంటారన్నారు. వారి సౌకర్యం కోసం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలో శ్రీ పాండురంగ స్వామి ఉత్సవాలు జరుగుతున్నాయని రాత్రంతా అక్కడ భక్తులు జాగరణ చేసి ఇక్కడికి వచ్చి స్నానమాచరిస్తుంటారన్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారులన్నీ విద్యుత్ దీపాలు, బారికేడింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. రెవిన్యూ,పోలీసు సిబ్బంది 500 మందికి పైగా ఈరోజు రద్దీ నియంత్రణ చేస్తున్నారని, ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా ఫాల్కన్ వాహనాన్ని ఏర్పాటు చేసి డ్రోన్ కెమెరా ద్వారా ఎప్పటికప్పుడు మొత్తం చుట్టుపక్కల ప్రాంతాల్ని వ్యవస్థను అంతటిని పరిశీలిస్తున్నామన్నారు.

మత్స్య శాఖ ద్వారా పడవలు, 60 మందికి పైగా గజఈతగాళ్లను ఏర్పాటు చేసి ఏర్పాటు చేశామన్నారు. నీటి ప్రవాహము, లోతు స్థాయిని బట్టి గుంజలు నాటి తాళ్లు కట్టి భక్తులకు ఆ లోపలే స్నాన ఆచరించే విధంగా అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ గత నాలుగయిదు రోజులు నుంచి రెవెన్యూ, పోలీసు, పారిశుధ్య సిబ్బంది మంగినిపూడి బీచ్ ప్రాంతంలో భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. దేవాదాయ శాఖ ద్వారా పులిహోర ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దాదాపు 1000 లీటర్లకు పైగా పాలను చిన్నపిల్లలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్న పిల్లలు ఎవరూ కూడా తప్పిపోకుండా ఉండటానికి వారి చేతికి టాగింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొంటున్న వారందరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

**మంత్రి పత్యేక పూజలు...**

మంత్రి బీచ్ ఒడ్డున శివలింగానికి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో చిన్న పిల్లల చేతికి ట్యాగులు వేసి పాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ మచిలీపట్నం డిఎస్పి అబ్దుల్ సుభాని మెరైన్ ఎస్ఐ జగదీష్ చంద్రబోస్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పలువురు రెవెన్యూ, పోలీసు సిబ్బంది, తదితర అధికారులు అనధికారులు, గజ ఈతగాళ్లు పాల్గొన్నారు.

## త్వరలోనే మెగా డీఎస్సీని ప్రకటిస్తాం

- అభ్యర్థుల వయోపరిమితి పెంచేందుకు చర్యలు
- 9వ తరగతి నుంచే ఇంటర్ ఓరియెంటేషన్
- ఇంటర్ విద్యార్థులకు కనీసం పుస్తకాలు ఇవ్వలేదు
- స్కూళ్లల్లో ర్యాంకింగ్ మెకానిజం పెడ్తాం
- అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ ప్రకటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వచ్చే విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభలో ఆయన టీచర్ల నియామకాలపై సభ్యుల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, గత అయిదేళ్లలో ఉద్యోగ నియమకాలు సున్నా అని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని మండిపడ్డారు. టీడీపీ హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితిని పెంచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తామని లోకేశ్ తెలిపారు. ఇదే సమయంలో ఉపాధ్యాయులపై వైసీపీ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామన్నారు.

**నారాయణ కాలేజీలకు పోటీగా :** ఏపీలో కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను నడుపుతామని మంత్రి లోకేష్ అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, 20 నుంచి 30 కిలోమీటర్ల మధ్య డిగ్రీ కళాశాల ఉండాలనేది నిబంధన అని అన్నారు. ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్‌కు చాలా తేడా ఉంటుందని, గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. టీచింగ్‌ను బలోపేతం చేసి విద్యార్థులను ఎస్సెస్ చేసి కొందరికి ఫోకస్‌గా చదువు చెబుతున్నామన్నారు. ఈ ఏడాది10 శాతం అడ్మిషన్లు పెరిగాయన్నారు. నారాయణ కాలేజీలతో పోటీ పడేలా ఇంటర్ కాలేజీలు నడుపుతామని చెప్పారు. 9 వ తరగతి నుంచి ఇంటర్ కోసం ఓరియంటేషన్ ట్రైనింగ్ చేయాలని చెప్పారు. స్కూల్‌లకు ర్యాంకింగ్ మెకానిజం పెడదామని భావిస్తున్నామని, డిసెంబర్ మొదటి వారంలో పీటీఎం నిర్వహిస్తున్నామని.. సభ్యులు కూడా పాల్గొనాలని మంత్రి లోకేష్ అన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- మంత్రిని కలిసిన కురుబ కార్పొరేషన్ చైర్మన్, ఇతర సభ్యులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం లభించిందని, వెనుకబడిన తరగతుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల కురుబ కార్పొరేషన్ చైర్మన్ నియమితులైన మాన్వి దేవంద్రప్ప, కళింగ కార్పొరేషన్ రోణంకి కృష్ణంనాయుడుతో పాటు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి... వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో మంత్రి కార్యాలయంలో మంత్రి సవితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ల చైర్మన్లగా నియమితులైన రోణంకి కృష్ణంనాయుడు, మాన్వి దేవంద్రప్పను మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. బీసీలకు అన్న ఎన్టీఆర్ రాజ్యాధికారంలో భాగస్వామం చేశారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీల రాజ్యాధికారం కల్పించడమే కాకుండా ఆర్థిక అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత బడ్జెట్ లో రూ.39 వేల కోట్లను బీసీల కోసం కేటాయించారన్నారు. 2014-19లో అమలు చేసిన పథకాలను పున: ప్రారంభించడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ నెల 18న అనంతపురంలో జరగనున్న భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయంతి కార్యక్రమంలో భారీ సంఖ్యలో తరలిరావాలని కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్పకు మంత్రి సవిత సూచించారు. **పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి :** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కళింగ, కురుబ కార్పొరేషన్ల చైర్మన్లు రోణంకి కృష్ణంనాయుడు, మాన్వి దేవేంద్రప్పకు మంత్రి సవిత సూచించారు. కార్పొరేషన్ల పరిధిలో అమలు చేస్తున్న పథకాలను అర్హులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు రోణంకి కృష్ణంనాయుడు, మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ, తమపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామన్నారు. తమకు అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రులు లోకేశ్ కు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్ర సవితను కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప ఘనంగా సత్కరించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో నిర్వహించనున్న భక్త కనకదాస జయంత్యోత్సవాల్లో పాల్గొనాలని మంత్రిని కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విచారణాధికారులకు చుక్కలు చూపిస్తున్న విజయపాల్

- ఇవీ రిటైర్డ్ సిఐడి ఎఎస్పీ విజయపాల్ సమాధానాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: "నాకు తెలియదు... గుర్తులేదు...నేను మరిచిపోయాను"- ఇవీ రిటైర్డ్ సిఐడి ఎఎస్పీ వియపాల్ నుంచి వచ్చిన సమాధానాలు. నరసాపురం మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కేసులో నాల్గొవ ముద్దాయిగా ఉన్న విజయపాల్ ని దర్యాప్తు అధికారులు ఎన్ని ప్రశ్నలు అడిగినా, అటు తిరిగి ఇటు తిరిగి చివరకు ఆయన నుంచి ఇటువంటి సమాధానాలు మినహా ఎటువంటివి పోలీస్ అధికారులు రాబట్ట లేకపోయారని తెలుస్తోంది. దర్యాప్తు అధికారులు ముందుగా దాదాపు 20 ప్రశ్నలు తయారు చేసుకున్నారు. వాటిని ఎన్నిసార్లు అడిగినా, దాదాపు అన్నింటికీ ఇదే రీతిలో సమాధానాలు ఇవ్వడంతో దర్యాప్తు అధికారులకు మతిపోతోంది. నిన్న మొన్నటి వరకు పోలీస్ శాఖలో విజయపాల్ పని చేయడంతో ఆ అనుభవాన్ని అంతా ఇక్కడి ఉపయోగిస్తున్నారని పోలీస్ అధికారులు చెబుతున్నారు. 2021 మేలో రఘురామ కృష్ణంరాజుని అరెస్టు చేసిన పోలీసులు కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి చంపేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. గురువారం ఒంగోలు జిల్లా పోలీసు కార్యాలయంలో విచారణకు హాజరైన విజయపాల్‌ను ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:45 గంటల వరకు పోలీస్ అధికారులు విచారించారు.

## బిజెపి రాష్ట్ర స్థానిక సంస్థల అప్పీల్ కమిటీ సభ్యులుగా

- డాక్టర్ ఓ . శ్రీనివాస్ రెడ్డి నియామకం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి రాష్ట్ర స్థానిక సంస్థల అప్పిల్ కమిటీ సభ్యులుగా పార్టీ రాష్ట్ర సహ కోశాధికారిగా కొనసాగుతున్న డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు . ఆయన నియమాకాన్ని బిజెపి రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎండల లక్ష్మీనారాయణ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా డిడి కాలనీలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బిజెపి పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో అందిస్తున్న సేవలను గుర్తించి పార్టీ అది స్థానం తనకు ఈ బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని అన్నారు. బిజెపి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నియమ నిబంధనల ప్రకారం జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని అమ్ము చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు విజయవంతంగా జరిగేలా పాటుపడతామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏమైనా విభేదాలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి, బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల రిన్నింగ్ అధికారి ఎండల లక్ష్మీనారాయణకు, బిజెపి సీనియర్ నాయకులు చింత సాంబమూర్తికి ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

**ప్రజా పాలన-విజయోత్సవాల పేరుతో రాష్ట్రమంతా పండుగ**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా విజయోత్సవాలకు రంగం సిద్ధం చేసింది. రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో విజయోత్సవాలను నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల 7వ తేదీకి రేవంత్ సర్కారు ఏర్పడి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఈమేరకు ప్రజాపాలన- విజయోత్సవాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు. ప్రజాపాలన-విజయోత్సవాల్లో శాఖలవారీగా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు. ఈసందర్భంగా డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలపై చేపట్టే కార్యక్రమాలను సీఎంకు వివరించారు అధికారులు. ఈ నెల 19న వరంగల్ వేదికగా.. 22 జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవనాలకు శంకుస్థాపన చేస్తారు. విజయోత్సవాల్లో భాగంగా వరంగల్, కరీంనగర్.. మహబూబ్‌నగర్ జిల్లాల్లో సీఎం రేవంత్ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు.

## ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శప్రాయం


- మద్రాసు ఐఐటీ ప్రతినిధుల ప్రశంస
- ఆర్టీజీఎస్ పనితీరును వివరించిన సీఈఓ దినేష్ కుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రభుత్వ రంగంలో ఆర్టీజీఎస్ లాంటి సాంకేతిక వ్యవస్థ ఉండటం అద్భుతమని, ఇదో వినూత్న ఆలోచన, దీని పనితీరు అందరికీ ఆదర్శప్రాయమని మద్రాసు ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీళినాథన్ కామకోటి అన్నారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంట్రల్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని మద్రాసు ఐఐటీకి చెందిన ప్రతినిధుల బృందం సందర్శించింది. ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ లు రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ ఏర్పాటు, దాని ఆశయాలు, ఈ వ్యవస్థ ద్వారా ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి వినూత్న ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీజీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఆర్టీజీఎస్‌తో అనుసంధానించబడి, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని అధికారులు వివరించారు. పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వానికి అందే వినతులను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అత్యాధునిక సాంకేతిక సదుపాయాలను అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే ముఖ్యమంత్రిగారి ఆశయమని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆర్టీజీఎస్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదితర అత్యాధునిక సాంకేతికలను ఉపయోగించుకుని ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షిస్తోందని చెప్పారు. అనంతరం మద్రాసు ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీళినాథన్ కామకోటి మట్లాడుతూ ఒక ప్రభుత్వ వ్యవస్థలో రియల్ టైమ్ గవర్నెన్స్ లాంటి సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ఆలోచన రావడం వినూత్నమని, ఆర్టీజీఎస్ తో కలిసి పనిచేయడానికి మద్రాసు ఐఐటీ సిద్ధంగా ఉందని తెలిపారు.

## నీచ రాజకీయాలకు తెరలేపిన కేటీఆర్

- టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ లో నికృష్ట రాజకీయ క్రీడకు కేటీఆర్ తెర తీశారని టిపిసిపి అధికార ప్రతినిధి డాక్టర్ సర్పంచ్ శ్రీరంగం అన్నారు. శుక్రవారం గాంధీభవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ సత్యం శ్రీరంగా మాట్లాడుతూ కేటీఆర్ తీరు దొంగే దొంగ అన్నట్లు ఉందని, వచ్చే నాలుగేళ్లలో ప్రతి నెల ఒక్కో స్కాం బయటికి వస్తుందన్నారు. అధికారంలో ఉన్న ప్పుడు సొంత పార్టీ నేతలు ఒక్కరి తో అయిన మాట్లాడారా..? రైతులకు బేడీలు వేసిన చరిత్ర మిది. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్ నమ్మడం లేదని విమర్శించారు. కాలుష్య రహిత ఫార్మా విలేజ్ లో తీసుకు రావడం ప్రభుత్వ ఆలోచన. తెలంగాణ రైతాంగ మీకు ఓట్లు వేయలేదని వారిమీద కక్షకట్టి కేటీఆర్ రెచ్చ గొడుతున్నారు. లగచర్ల ఘటనకు కేటీఆర్ బాధ్యత తీసుకోవాలి. కలెక్టర్ మీద హత్యాయత్నం చేశవంటే ఎంత దమ్ము ధైర్యం..? కేటీఆర్ ను ప్రభుత్వం బరాబర్ అరెస్టు చేసిందన్నారు. తప్పక జైలుకు వెళ్లసిందే. కాళేశ్వరంలో అవినీతి తేలితే కేసిఆర్ కూడా జైలుకు వెళ్తారు.తప్పు చేస్తే కవిత అరెస్టు కాలేదా.? కేటీ ఆర్ జమిని సినిమాలో విలన్ లా నటిస్తున్నాడు. కేటీఆర్ మాటలు విని అధికారుల మీద కార్యకర్తలు దాడి చేస్తే జైలుకు పంపిస్తాం. సమయం వచ్చినప్పుడు మీ అంతు చూసేందు వేచి చూడాల్సిందేనన్నారు.

## వృద్ధులకు ఆర్టీసీ టికెట్ రాయితీ

- మార్గదర్శకాలు విడుదల చేసిన ఏపి సర్కారు

అమరావతి : ఆర్టీసీ బస్సుల్లో వృద్ధుల ప్రయాణానికి రాయితీ టికెట్ల జారీకి పాటించాల్సిన నిబంధనలకు సంబంధించి సిబ్బందికి ఏపీఎస్ఆర్టీసీ మరో సారి మార్గదర్శకాలు జారీ చేసింది. వృద్ధులు తమ ఆధార్ కార్డు లేదా సీనియర్ సిటిజన్ ఐడీ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడీ, పాస్ పోర్ట్, రేషన్ కార్డుల్లో ఏదో ఒకటి చూపించి రాయితీ పొందవచ్చని తెలిపింది. ఈ మేరకు అన్ని జిల్లాల డీపీటీవో, ఈడీలకు ఆర్టీసీ ఆపరేషన్స్ ఈడీ అప్పలరాజు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, 60 ఏళ్లు నిండిన వృద్ధులకు బస్సుల్లో ప్రయాణానికి టికెట్ ధరలో 25 శాతం రాయితీని ఆర్టీసీ ఎప్పటి నుంచో కల్పిస్తోంది. అయితే, టికెట్లు జారీ చేసే సమయంలో వయస్సు నిర్ధారణ కోసం గుర్తింపు కార్డులు చూపించే విషయమై సిబ్బంది, వృద్ధులకు మధ్య వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆధార్ కార్డు ఒరిజినల్ ఉంటేనే సిబ్బంది టికెట్లు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఏ ఇతర కార్డులను కూడా అంగీకరించడం లేదు. ఒరిజినల్ లేనప్పుడు డిజిటల్ కార్డులు చూపించవచ్చని తెలిపినా.. అవగాహన లేమితో టికెట్ల జారీకి నిరాకరిస్తున్నారు. దీనిపై పలు ప్రాంతాల నుంచి వృద్ధులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలో వృద్ధులకు టికెట్ల జారీకి సంబంధించి నిబంధనలను తెలియజేస్తూ సిబ్బందికి మరోసారి ఆదేశాలిచ్చారు. ప్రయాణ సమయంలో వృద్ధుల వద్ద ఒరిజినల్ గుర్తింపు కార్డు లేకపోతే.. ఫోన్‌లో డిజిటల్ గుర్తింపు కార్డులు చూపించినా రాయితీ టికెట్ జారీ చేయాలని సిబ్బందిని ఆర్టీసీ ఆదేశించింది. ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా అందరికీ అన్నీ బస్సుల్లోనూ వృద్ధులకు రాయితీ టికెట్లు ఇవ్వాలని సిబ్బందికి యాజమాన్యం స్పష్టం చేసింది.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)**

**'E' Procurement Notice No.29/VMC/CDB/2024-25, Dt.15-11-2024**

Roads, Toilets, Slab, Drain, GI, Water supply, Bore well, Sewer network, repairs, Operation and Maintenance of greenery & works, Malathion, Dismantling of dilapidated building and clearing the debris(OPEN AUCTION)(Total 75 works)-Est. Amount.7957.32 Lakhs.

1) Consultancy Services for Preparation of DPR for Comprehensive Strom Water Drains Construction to bridge the GAP in Vijayawada Municipal Corporation.
2) Consultancy Services for Preparation of DPR for Comprehensive Water Supply & Sewerage Network Improvement Plan for GAP filling after implementation of AMRUT2.0 project and to achieve 100% Saturation in Vijayawada Municipal Corporation.
3) Selection of Architect / Consulting Firm for Preparation of Comprehensive Urban Rejuvenation Master Plan for Vijayawada City.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

RFPs can be downloaded from 21.11.2024 onwards with due date of submission is 5.12.2024.

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in. (S.No.3)

Offline tender can be seen @ http://www.ourvmc.org/engg/gentenders.asp (S.No.1&2)

S/d- For COMMISSIONER

# సంక్రాంతికి ‘డాకు మహారాజా’



నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం నందమూరి బాలకృష్ణ 109 ప్రాజెక్ట్. తన నటవిశ్వరూపంతో ఐదు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న బాలకృష్ణ, మరో అద్భుతమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకొని, ‘NBK109’ పై అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక ఇప్పుడు అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్ర టైటిల్ టీజర్ విడుదలైంది. కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా చిత్ర టైటిల్‌ని ప్రకటించడంతో పాటు, టీజర్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఈ సినిమాకి ‘డాకు మహారాజ్’ అనే శక్తివంతమైన టైటిల్ ను పెట్టారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్ లో ‘NBK109’ టీజర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు దర్శకుడు బాబీ కొల్లి, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, సంగీత దర్శకుడు ఎస్. తమన్ హాజరయ్యారు. 96 సెకన్ల నిడివితో రూపొందిన ‘డాకు మహారాజ్’ టీజర్, టైటిల్‌కి తగ్గట్టుగానే అద్భుతంగా ఉంది. “ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసిన ఒక రాజుది, గండ్ర గొడ్డలి పట్టిన యమధర్మ రాజుది, మరణాన్ని వణికించిన మహారాజుది” అంటూ ‘డాకు మహారాజ్’గా బాలకృష్ణను పరిచయం చేసిన తీరు అదిరిపోయింది. మునుపెన్నడూ చూడని సరికొత్త రూపంలో గుర్రంపై బాలకృష్ణ ఎంట్రీ ఇవ్వడం అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. టీజర్‌లోని ప్రతి ఫ్రేమ్‌లో భారీతనం కనిపిస్తుంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. తమన్ నేపథ్య సంగీతం టీజర్‌ని మరోస్థాయికి తీసుకెళ్లింది. మొత్తానికి టీజర్ చూస్తుంటే, బాలకృష్ణతో కలిసి దర్శ కుడు బాబీ థియేటర్లలో ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ను అందించబోతున్నారని అర్థమవుతోంది.

# సూర్య కెరీర్ లో హయ్యెస్ట్ కలెక్షన్స్ ‘కంగువ’ సాధిస్తోంది



స్టార్ హీరో సూర్య నటించిన ప్రెస్టీజియస్ మూవీ ‘కంగువ’. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందించారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో కనిపించారు. ‘కంగువ’ సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేశారు. ‘కంగువ’ సినిమా ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ‘కంగువ’ సక్సెస్ హ్యాపీనెస్ జరిగిన ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు బ్లాక్ బస్టర్ ప్రొడ్యూసర్ కేఈ జ్ఞానవేల్ రాజా.

‘కంగువ’ సినిమాకు మేము పడిన మూడేళ్ల కష్టానికి ఫలితంగా ప్రేక్షకులు ఘన విజయాన్ని అందించారు. మంచి చిత్రాలను ఆదరించడంలో తెలుగు ఆడియెన్స్ టేస్ట్ మరోసారి వెల్లడైంది. తమిళ్ కంటే తెలుగులో ‘కంగువ’కు కలెక్షన్స్ వస్తున్నాయి. సూర్య సినిమాల్లో టిల్ డేట్ హయ్యెస్ట్ కలెక్టెడ్ మూవీగా ‘కంగువ’ నిలుస్తుంది. తెలుగులో కలెక్షన్స్ బాగా పెరుగుతున్నాయి. మల్టీప్లెక్స్‌లు హౌస్ ఫుల్ అవుతున్నాయి. డిస్ట్రిబ్యూట్ చేసిన మైత్రీ సంస్థ నుంచి మాకు సంతోషాన్నిచ్చేలా కలెక్షన్స్ నెంబర్స్ వస్తున్నాయి.

నార్త్ బెల్ట్ లో ‘కంగువ’ మంచి నెంబర్స్ చేస్తోంది. వీక్ డేస్‌లో ఈ రేంజ్ కలెక్షన్స్ రావడం గుడ్ సైన్ అంటూ అక్కడి నుంచి బాక్సాఫీస్ రిపోర్ట్స్ వస్తున్నాయి. నార్త్‌లో రిలీజైన అన్ని సౌత్ మూవీస్ లో ‘కంగువ’ బిగ్ ఓపె నింగ్స్ దక్కించుకుంటోంది. మా టీమ్ మెంబర్స్ థియేటర్స్ కు వెళ్లి ఆడియెన్స్ రెస్పాన్స్ చూసి హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ మధ్య కాలంలో ఆడియెన్స్ బిగ్ స్కేల్ మూవీస్ చూసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. ‘కంగువ’ లో మేము ఒక కొత్త వరల్డ్ బిల్డ్ చేశాం. హ్యూజ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, సీజీ వర్క్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ప్రొడక్షన్ వైజ్ హై క్వాలిటీతో ఉందనే అప్రిషియేషన్స్ రావడం ప్రొడ్యూసర్ గా నేను సంతోషించే విషయం. సినిమాను లైవ్ లొకేషన్స్‌తో పాటు సెట్స్ వేసి చేశాం. అయితే టీమ్ అంతా ఒక యూనిటీగా వర్క్ చేయడం వల్ల పర్ఫెక్ట్ ఔట్ పుట్ వచ్చింది. నేను స్క్రీన్ మీద సినిమా చూస్తున్నప్పుడు ఏది సెట్, ఏది సీజీ అనేది గుర్తుపట్టలేకపోయాను.

సూర్య చేసిన రెండు డిఫరెంట్ రోల్స్‌కు మంచి అప్రిషియేషన్స్ వస్తు న్నాయి. ఆయన ఈ మూవీ కోసం పడిన హార్డ్‌వర్క్ స్క్రీన్ మీద కనిపించింది. సూర్య నటనకు ప్రతి ఒక్కరూ ప్రశంసలు అందిస్తున్నారు.

## హైలీ ఎంటర్ టైనింగ్ ఎక్స్ పీరియన్స్
# ‘ది రానా దగ్గుబాటి షో’




స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి నిర్మించి, క్రియేట్ చేసి, హోస్ట్ చేస్తున్న ఈ సరికొత్త అన్‌స్క్రిప్టెడ్ ఒరిజినల్ సిరీస్, ఎనిమిది ఎపిసోడ్ల కార్యక్రమంలో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొని, రానాతో అన్ ఫిల్టర్డ్ సంభాషణలు, ఎక్సయిటింగ్ యాక్టివిటీస్ లో పాల్గొంటారు. నవంబర్ 23 నుంచి 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో ప్రసారం కానున్న ‘ది రానా దగ్గుబాటి షో’ ప్రతి శనివారం ఒక కొత్త ఎపిసోడ్ ఎక్స్ క్లూజివ్‌గా ప్రైమ్ వీడియోలో విడుదల అవుతుంది. ఇండియాలో అత్యంత ఇష్టపడే ఎంటర్ టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో తన ఫస్ట్ ఎవర్ టాక్ షో – ది రానా దగ్గుబాటి షో – ట్రైలర్ ని లాంచ్ చేసింది. రానా దగ్గుబాటి స్వయంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ హోస్ట్ చేస్తున్న ఈ ఎనిమిది ఎపిసోడ్ సిరీస్‌లో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొంటారు. దుల్కర్ సల్మాన్, నాగచైతన్య, నాని, రిషబ్ శెట్టి, సిద్ధూ జొన్నలగడ్డ, శ్రీలీల, ఎస్.ఎస్.రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి అనేక మంది ప్రత్యేక అతిథులు ఇందులో ఉంటారు. భారతదేశం సహ ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో నవంబర్ 23 నుంచి ది రానా దగ్గుబాటి షో, ప్రతీ శనివారం కొత్త ఎపిసోడ్ ప్రైమ్ వీడియోలో ఎక్స్‌క్లూజీవ్‌గా విడుదల కానుంది.

# ‘భైరవం’ లో వెన్నెలగా అదితి శంకర్



లీడ్ యాక్టర్స్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను రిలీజ్ చేసిన తర్వాత ‘భైరవం’ మేకర్స్ ఇప్పుడు ఫీమేల్ లీడ్ పాత్రలపై దృష్టి పెట్టారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు. భైరవం ఇప్పటికే స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ మూవీలో అదితి శంకర్ ఒక హీరోయిన్ గా నటిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమెను అల్లరి పిల్ల “వెన్నెల”గా పరిచయం చేశారు. పోస్టర్ అదితి రస్టిక్ అవతార్‌లో, హాఫ్ సారీ ధరించి వైకిల్ నడుపుతూ కనిపించారు. నేచురల్ బ్యూటీ, ప్రజెన్స్‌తో క్యారెక్టర్ ఎసెన్స్‌ని ప్రజెంట్ చేశారు. స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ ఈ సినిమాతో టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. ఇందులో ఆమె బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సరసన నటిస్తున్నారు.

# పూర్ణిమ గా దివ్యా పిళ్లై ఫస్ట్ లుక్



లీడ్ యాక్టర్స్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను రిలీజ్ చేసిన తర్వాత ‘భైరవం’ మేకర్స్ ఇప్పుడు ఫీమేల్ లీడ్ పాత్రలపై దృష్టి పెట్టారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గదా సమర్పిస్తున్నారు. భైరవం ఇప్పటికే స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ మూవీలో దివ్యా పిళ్లై ఒక హీరోయిన్‌గా నటిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమెను బంగారు బొమ్మ “పూర్ణిమ”గా పరిచయం చేశారు. పోస్టర్ లో దివ్యా పిళ్లై ట్రేడిషనల్ శారీలో బ్యూటీఫుల్‌గా కనిపించారు. ఫస్ట్ లుక్ లో నిజంగానే బంగారు బొమ్మలా ఆకట్టుకున్నారు. ఛార్మింగ్ స్మైల్ లో ఆమె ప్రజెన్స్ అందరినీ అలరించింది.

# కలియుగమ్ 2064 ఫస్ట్ లుక్



ఆర్.కె.ఇంటర్నేషనల్ బ్యానర్ పై కె.ఎస్. రామకృష్ణ నిర్మాతగా శ్రద్ధా శ్రీనాథ్, కిషోర్ ప్రధాన పాత్రల్లో అడ్వెంచర్ సైన్సు ఫిక్షన్ థ్రిల్లర్‌గా రూపొం దిన “కలియుగమ్ 2064? అన్ని హంగులు పూర్తి చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా త్వరలో విడుదలకు సిద్ధం అవుతుంది. అసలే కలియుగమ్ ఆపై 2064 ఆ ఫ్యూచర్‌లో మనుష్యులు ఎలా ఉండబోతున్నారు ఎలా బ్రతుకబోతు న్నారు ఎలా చావబోతున్నారు అనే అంశాలతో ఈ సినిమా కథ, కథాంశం ఉంటుంది. తెలుగు, తమిళ్ బైలింగవ్వల్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను లెజండరీ డైరెక్టర్ మణిరత్నం విడుదల చేశారు.“వినూత్న కథాంశంతో రాబోతున్న “కలియుగమ్ 2064” మంచి విజయం సాధించా లని కోరుకుంటున్నట్లు మణిరత్నం తెలిపారు. మొదటిసారి మణిరత్నం ఇలా తెలుగు సినిమా పోస్టర్ విడుదల చెయ్యడం విశేషం. సినిమా కాన్సెప్ట్, పోస్టర్ బాగుందని చిత్ర యూనిట్ సభ్యులతో చాలా సేపు ముచ్చటించడం గొప్ప విషయం.

# “సాహిబా” మ్యూజిక్ ఆల్బమ్



వరల్డ్ వైడ్‌గా ఛాట్ బస్టర్స్‌లో నిలిచిన “హీరియే” సాంగ్ తర్వాత టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్, సింగర్ జస్లీన్ రాయల్ తన కొత్త సాంగ్ “సాహిబా”తో మరోసారి మ్యూజిక్ లవర్స్ ముందుకొచ్చారు. “సాహిబా” మ్యూజిక్ ఆల్బమ్‌లో సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ నటించారు. విజయ్‌కు జోడీగా రాధిక మదన్ కనిపించారు. ఈ జంట స్క్రీన్ ప్రెజెన్స్ “సాహిబా” మ్యూ జిక్ ఆల్బమ్‌కు ఆకర్షణగా నిలుస్తోంది. మేకర్స్ ఈ సాంగ్‌ను విడుదల చేశారు. “సాహిబా” మ్యూజిక్ ఆల్బమ్‌కు సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. తన సరికొత్త సంగీత శైలి, భావోద్వేగాలతో “సాహిబా” పాటను శ్రోతల ముందుకు తీసుకొచ్చారు జస్లీన్ రాయల్. వింటేజ్ బ్యాక్ డ్రాప్‌లో ఈ పాట చిరకాలం మ్యూజిక్ లవర్స్ మనసుల్లో నిలిచిపోయేలా రూపొందించారు. ఈ సాంగ్‌లో విజయ్ దేవరకొండ ఫోటోగ్రాఫర్‌గా కనిపించారు. ఫీల్ గుడ్ లవ్ సాంగ్‌గా “సాహిబా” మ్యూజిక్ వీడియో సంగీత ప్రపంచంలో ఒక కొత్త సెన్సేషన్ క్రియేట్ చేయనుంది.

# గంజాయి మాఫియాకు చెక్ పెట్టేలా అభినవ్



“ఆదిత్య”, “విక్కీస్ డ్రీమ్”, “డాక్టర్ గౌతమ్” వంటి సందేశాత్మక బాలల చిత్రాలతో పసి మనసుల్లో మంచి నాటే ప్రయత్నం చేసి ఎంతో మంది పిల్లల, తల్లిదండ్రుల ప్రశంసలతో పాటు జాతీయ అంతర్జాతీయ పురస్కా రాలు అందుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ బ్యానర్ పై రూపొందిస్తున్న మరో బాలల లఘు చిత్రం “అభినవ్ “. ఈ చిత్రంలో సమ్మెట గాంధీ, సత్య ఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర కీలక పాత్రల్లో నటిం చారు. ఈ సినిమా పాత్రికేయ సమావేశాన్ని తాజాగా హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ – పిల్లల్లో చిన్నప్పటి నుంచే దేశభక్తిని రూపొందించాలనే లక్ష్యంతో ఈ సినిమాను రూపొందించాను. విదేశాల్లో పిల్లలకు చిన్నప్పటి నుంచే దేశ రక్షణ విషయంలో అవగాహన కల్పించి, శిక్షణ ఇస్తుంటారు. అలా మన పిల్లలను కూడా తీర్చిదిద్దాలి. దురదృష్టవ శాత్తూ పిల్లలు గంజాయి వంటి వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. డ్రగ్ మాఫియా మన గ్రామీణ ప్రాంతాల్లోనూ బాగా విస్తరించింది. ఎన్ సీసీ, స్పోర్ట్స్, యోగ, ధ్యానం నేర్చుకోవడం ద్వారానే పిల్లలు ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండగలరు. దేశ రక్షణలో భాగం కాగలరు. ఇలాంటి స్ఫూర్తికరమైన అంశాలతో బాలలను గొప్ప మార్గంలో పయనించేలా ఉత్తేజపరుస్తూ “అభినవ్ “ చిత్రాన్ని రూపొందించాం. ఈ చిత్రాన్ని అన్ని ఫిలిం ఫెస్టివల్స్ కు పంపించాం. అలాగే నేషనల్ అవార్డ్స్ కు పంపిస్తున్నాం అన్నారు.

# ‘నాకొక పెళ్ళాం కావాలి’ అంటున్న హీరో స్మైల్ శ్రీను”



ఓ మై లవ్, 18 టు 25 బళ్లారి, దర్బార్.. వంటి కన్నడ హిట్ సినిమాలకు దర్శకత్వం వహించి టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న స్మైల్ శ్రీను ఇప్పుడు తెలుగు కన్నడ భాషల్లో హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఫీల్ గుడ్ మూవీస్ చేసి కన్నడ ప్రేక్షకుల మనసులో మంచి పేరు తెచ్చుకున్న స్మైల్ శ్రీను దర్శకత్వంలో వచ్చిన కన్నడ చిత్రం ఓ మై లవ్ 50 రోజులు పూర్తి చేసుకొని ఘన విజయం సాధించింది. అదే జోష్‌తో ఉన్న స్మైల్ శ్రీను ఇప్పుడు “నాకొక పెళ్ళాం కావాలి” అనే చిత్రం ద్వారా హీరోగా రానున్నారు. ఈ చిత్రానికి హరి అల్లినేని దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఇప్పుడు ఈ సినిమా కథకు సూటయ్యే హీరో స్మైల్ శ్రీనుకి పిల్లని (హీరోయిన్) వేతికె పనిలో ఉన్నట్టు తెలుస్తుంది. అలానే కొంతమంది చిత్ర యూనిట్ టెక్నీషయన్లను ఎంపిక చేసే పనిలో ఉన్నారు. ఈ సందర్భంగా హీరో స్మైల్ శ్రీను మాట్లాడుతూ.. తెలుగు కన్నడ బాషల్లో హీరోగా నా తొలి సినిమా ఇది. తెలుగులో సినిమా చేయడం చాలా సంతోషంగా ఉంది. దర్శకుడు హరి అల్లినేని ఇప్పటికే స్క్రిప్ట్ పని పూర్తి చేశారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఈ సబ్జెక్టు ప్రతి ఒక్కరిని అలరిస్తుంది.” అని అన్నారు.


## నాని చేతుల మీదుగా
# ‘మోసెస్ మాణిక్‌చంద్ పార్ట్-2’

నటుడు సిద్ధు జొన్నలగడ్డ అన్న చైతు జొన్నలగడ్డ ప్రధాన పాత్రలో ఎమ్.ఎమ్. పార్ట్-2ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇది వరకే ప్రకటించారు. విజనరీ నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇది వరకు విడుదల చేసిన ప్రీ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు.



చైతు ఈ చిత్రానికి ప్రధాన పాత్ర పోషించడమే కాకుండా, కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్‌ను కూడా అందిం చారు. ఈ చిత్రానికి బొమ్మ బ్లాక్ బస్టర్ ఫేమ్ రాజ్ విరాట్ దర్శకత్వం వహిం చనున్నారు. నేడు (నవం బర్ 14) నేచురల్ స్టార్ నాని సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించి, టీమ్‌కి శుభాకాం క్షలు తెలిపారు. మోసెస్ మాణిక్‌చంద్ పార్ట్-2 అనే టైటిల్‌తో రాబోతోన్న ఈ చిత్రం డిఫరెంట్‌గా ఉండబోతోందని పోస్టర్‌ను చూస్తేనే తెలుస్తోంది. ఈ పోస్టర్‌లో మద్యం బాటిల్, క్లాప్‌బోర్డ్, అమ్మాయి, వైన్ గ్లాస్ ఇలా అన్నీ కనిపిస్తున్నాయి. పైగా ఈ చిత్ర పోస్టర్‌ను చిల్డ్రన్స్ డే సందర్భంగా రిలీజ్ చేస్తూ.. హ్యాపీ ‘నో చిల్డ్రెన్స్’ డే అని పెట్టారు. దీంతో మరింత ఆసక్తికరంగా మారింది.

# రూ.50 కోట్ల కలెక్షన్స్ సాధించిన కిరణ్ అబ్బవరం క



థ్రిల్లర్ జానర్ లో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుంది కిరణ్ అబ్బవరం “క“. దీపావళి బాక్సాఫీస్ రేసులో విన్నర్ గా నిలిచిన ఈ సినిమా వరల్డ్ వైడ్ 50 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. బ్లాక్ బస్టర్ సక్సెస్‌తో సెకండ్ వీక్ కంప్లీట్ చేసుకుని థర్డ్ వీక్ ప్రదర్శితమవుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ “క“ సినిమాకు మంచి వసూళ్లు దక్కాయి. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎప్పుడైలా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆదరిస్తారని చెప్పేందుకు కిరణ్ అబ్బవరం “క“ ది బెస్ట్ ఎగ్జాంపుల్ గా నిలుస్తోంది.

ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్ గా నటించారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ “క” సినిమాతో తమ ప్రతిభ నిరూపించు కున్నారు. “క” సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేయగా.. ఈ నెల 22న మలయాళంలో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044